APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



మేడిపల్లి ఫామ్‌హౌజ్‌లో బర్త్‌డే పార్టీ

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 07- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 354 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష



2 లో..

## కేంద్రానికి కొత్త బిల్డింగ్!

- కర్తవ్య భవన్ పేరిట నిర్మాణం
- ప్రారంభించిన పీఎం మోదీ



## రాహుల్‌కు బెయిల్!

2 లో..

- కాంగ్రెస్ అగ్రనేతకు ఊరట
- అమిత్‌షాపై అనుచిత వ్యాఖ్యలు
- పరువు నష్టం కేసులో రాహుల్‌గాంధీకి ఉపశమనం



2 లో..

## మొత్తం 17 మంది

- సృష్టి ఫెర్టిలిటీ కేసులో అరెస్టుల సంఖ్య
- గోపాలపురం పీఎస్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు
- నిందితుల్లో అంతా డాక్టర్లు, వారి ఏజెంట్లు
- ప్రధాన నిందితురాలి బ్యాంకు అకౌంట్లు ఫ్రీజ్



## ఉత్తరాదిన ఉప్పెన!

2 లో..

- ముంచెత్తుతున్న వరదలు
- చిక్కుకుపోయిన యాత్రికులు
- సహాయక చర్యల్లో సైన్యం

## ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

- కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు
- సామాజిక తెలంగాణ అంటే ధర్నాలు కాదని వ్యాఖ్యలు
- బీజేపీ సైతం బీసీలను మోసం చేస్తోందని ధ్వజం
- ముస్లిం రిజర్వేషన్లపై బండి మాట్లాడకపోతేనే విచిత్రం
- బీసీల కోసం జాగృతి కార్యాచరణ సిద్ధమైందని వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :** బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ కార్యాలయంలో జాగృతి జెండా ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో

మిగతా 2వ పేజీలో..



2 లో..

## బీసీలపై కాంగ్రెస్‌ది దొంగ ప్రేమ

- 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



బీసీలను మోసం చేసేందుకు

## కాంగ్రెస్ డ్రామాలు

ఎంపీ వద్దిరాజు

2 లో..

## అధికారంలోనూ ఆధిపైత్యం!

- కాంగ్రెస్ పార్టీలో భగ్గుమంటున్న గ్రూపు విభేదాలు
- నియోజకవర్గాల్లో నాయకుల మధ్య ఆధిపత్య వార్
- పాత ముచ్చటేనని లైట్ తీసుకుంటే అసలుకే ఎసరు



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :** దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఆధిపత్యం కోసం నాయకుల మధ్య వార్ కొనసాగుతోంది. అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలు జరిగితే వేదికపైనే గ్రూపు నాయకులు తమ పట్టు నిలుపుకొనేందుకు పోటీ పడుతున్నారు. అనుచరులు తమ నాయకులకు జేజేలు పలుకుతూ ఎదుటిపక్షాన్ని కించపరుస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విభేదాలు భగ్గుమంటున్న సెగ్మెంట్ల సంఖ్య పెరుగుతూ వస్తోంది. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు విభేదాలు క్రమంగా భగ్గుమంటున్నాయి. నియోజకవర్గాల్లో ఆధిపత్యంకోసం నాయకుల మధ్య వార్ కొనసాగుతోంది. అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలు జరి గితే వేదికపైనే గ్రూపు నాయకులు తమ పట్టు నిలుపుకొనేందుకు పోటీ పడుతున్న నేపథ్యం. అనుచరులు తమ నాయకులకు జేజేలు పలుకుతూ ఎదుటిపక్షాన్ని కించపరుస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విభేదాలు భగ్గుమంటున్న సెగ్మెంట్ల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పార్టీ ముఖ్య నాయకులు, మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో సైతం ఈ సమస్య తప్పడం లేదు. ప్రధాన నాయకులనే వారు సైతం తమ ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు ఈ గ్రూపులను ప్రోత్సహిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో నాయకులు పరస్పర విమర్శలూ దూషణలకు పాల్పడుతున్నారంటున్నారు. కొద్దికాలం గుంభనంగా



మిగతా 2వ పేజీలో..

## తావు దొరికితే రేవ్ చేసుడే!

- ఎక్కడో పొలాల మధ్య విదేశీ మద్యం, ముజ్రా, రేవ్ పార్టీలు
- తాజాగా 3 రోజుల క్రితం ఐటీ ఉద్యోగి మేడిపల్లి సమీపంలో రేవ్ పార్టీ!
- భాగ్యనగరం చుట్టూ 30-40 కి.మీ.ల లోపు 5 వందలపైగా ఫామ్ హౌజ్ లు
- బర్త్ డేపార్టీల పేరుతో దండిగా సొమ్ము చేసుకుంటున్న నిర్వాహకులు?
- మద్యం, డ్రగ్స్ సమకూరుస్తుండడంతో చాలామంది వచ్చి మజా?
- జనసంచారం లేని నిర్మానుష్య ప్రాంతాలు కేంద్రాలుగా రేవ్ పార్టీలు?
- బయటి జనాలకు అందులో ఏం జర్గుతుందో తెలిసే ప్రసక్తేలేని వైనం?
- డీజే సౌండ్లు ఖరీదైన కార్ల సందళ్ళతో కళకళలాడుతున్న ఫాంహౌజ్‌లు
- ఆటా,పాటా హంగామాల మాటున అసాంఘీక కార్యకలాపాలు
- విదేశీ మద్యం పొరుగు రాష్ట్రాల యువతులతో అశ్లీల నృత్యాలు
- పొలిటిషియన్లు, బినామీల ఫాంహౌజ్‌లు యధేచ్ఛగా ఉపయోగిస్తున్న వైనం
- కట్టల కొద్దీ అక్రమ నగదు నిల్వలను దాచడానికి పొలిటిషియన్ల అడ్డా?

60వ దశకంలో యూరోపియన్ దేశాల్లో మద్యం కోసం రేవ్ పార్టీలు నిర్వహించేవారు. 80వ దశకానికి వచ్చేసరికి పరిస్థితి మారింది. 90వ దశకంలో పార్టీల స్వరూపం పూర్తిగా మారి పోయి అసాంఘీక, చట్ట విరుద్ధ కార్యక్ర మాలకు ఫామ్‌హౌజ్‌లు అడ్డాగా మారాయి. పోలీసులకు అందిన సమాచారంతో అడపా దడపగా దాడులు, కేసులు నమోదు చేస్తున్న ప్పటికీ ఈ దందాకు అడ్డు కట్ట పడటం లేదు.

2 లో..





## రాజకీయాలకు కోర్టులు వేదిక కాదు!

- పిటిషనర్ సీవీ షణ్ముగంపై సుప్రీంకోర్టు అసహనం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఎవరి ఫొటోలైనా పెట్టొచ్చు
- తమిళనాడు వర్సెస్ షణ్ముగం కేసులో సుప్రీంకోర్టు కీలకతీర్పు





**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను

మిగతా 2వ పేజీలో..

## కేసీఆర్‌ను అరెస్టు చేస్తే?

- తన అరెస్ట్ ఖాయమని చెప్పిన వైనం?
- రిపోర్టులో ఉన్న సీరియస్‌నెస్ కేసీఆర్ పాత్రపై స్పష్టంగా చెప్పిన పరిస్థితి?
- కేసీఆర్‌ను అరెస్టు చేస్తే ప్రజల నుంచి తీవ్రస్థాయిలో స్పందన వస్తుందా ?
- కేసీఆర్‌పై కక్ష పూరిత అరెస్టు చేశారని ప్రజలు భావిస్తేనే సానుభూతి?
- బీఆర్ఎస్ పార్టీకి సానుభూతి రాక పోతే పార్టీ ఉనికికే పెను ప్రమాదం?
- వయసు, ఆరోగ్యం వల్ల అరెస్టు చేయవద్దని భావిస్తే సీఎం పట్ల సానుభూతి?

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :** కేసీఆర్‌ను హింసించేందుకే కాళేశ్వరం రిపోర్టు పేరుతో కుట్ర చేస్తున్నారని హరీష్ రావు అనుమానిస్తున్నారు. అరెస్టులు ఉండవచ్చని భయపడ వద్దని కేసీఆర్ తన పార్టీ నేతలకు ధైర్యం చెబుతున్నారు. కాళేశ్వరం రిపోర్టులో ఉన్న సీరియస్ నెస్. కేసీఆర్ పాత్ర గురించి స్పష్టంగా చెప్పిన వైనం చూస్తే అసెంబ్లీలో చర్చల తర్వాత క్రిమినల్ చర్యలకు సిఫారసు చేసే అవకాశం ఉంది. అదే జరిగిదే ఏ1గా కేసీఆర్ ఉంటారు. తప్పనిసరిగా అరెస్టు చేయక తప్పదు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఎలాంటి వ్యూహాలు సిద్ధం చేసుకుంటుందనే ఇప్పుడు కీలకం.

**కేసీఆర్‌ను అరెస్టు చేస్తే ప్రజల నుంచి తీవ్రస్థాయిలో స్పందన వస్తుందా ?**

కేసీఆర్ ఉద్యమనాయకుడు. తెలంగాణ ప్రజలందర్నీ కదిలించి స్వరాష్ట్రం దిశగా అందరూ రోడ్డెక్కే పరిస్థితి కల్పించారు. తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటూ ఉంటారు. దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నా కేసీఆర్ రాష్ట్రంలో దిగ్గజ నేత. అయితే ఆయనను అరెస్టు చేస్తే ప్రజల నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందన్నది మాత్రం ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. కేసీఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసినప్పుడు సామాన్య ప్రజలు ఎవరూ

మిగతా 2వ పేజీలో..





## ఇంకొన్ని రోజులు ఉండనీయండి

- సీఎస్ రామకృష్ణరావు కాలపరిమితి పెంపు నిర్ణయం
- కేంద్ర ప్రభుత్వానికి లేఖ పంపిన తెలంగాణ ప్రభుత్వం
- నూతన సీఎస్ రేసులో ఐఏఎస్ జయేష్ రంజన్ పేరు

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :** పీఎస్ సీఎస్ కే.రామకృష్ణారావు పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో 3 నెలలు పొడిగించినట్లుగా తెలుస్తుంది. ఆగస్టు 31న రామకృష్ణారావు పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఆయన పదవీ కాలాన్ని 3 నెలలు పొడిగించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లుగా సమాచారం. ఈమేరకు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసినట్లుగాతెలిసింది. పదవీ విరమణ చేసిన ఏ ఉద్యోగినీ అధికారినీ మళ్ళీ

మిగతా 2వ పేజీలో..



## తెలంగాణే ఊపిరిగా బతికిన జయశంకర్‌సార్

**ఆయన సేవలను ఎప్పటికీ వెలకట్టలేం: హరీశ్‌రావు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి ఎప్పటికీ వెలకట్టలేమని పేర్కొన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు

మిగతా 2వ పేజీలో..



## కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

**ఢిల్లీ- నీలగిరివార్త :** దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు.సీసీఎస్–3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుత శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

## రాహుల్ గాంధీకి ఊరట



**హైదరాబాద్- నీలగిరివార్త :** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జార్ఖండ్‌లోని ఎంపీ- ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారం హాజరయ్యారు.2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

## సృష్టి కేసులో 17 మంది అరెస్టు

**హైదరాబాద్- నీలగిరివార్త :** గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు.

## ఉత్తరాదిని ముంచెత్తుతున్న వరదలు



**ఢిల్లీ- నీలగిరివార్త :** హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడు తున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలి సిందే. తాజాగా హిమా చల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. టాంగ్లింగ్ ప్రాంతంలో వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండోటిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. రోప్‌వే సాయంతో దాదాపు 413మంది యాత్రికులను రక్షిం చారు.వర్షాలకు చాలాచోట్ల కొండ చరియలు విరిగిపడుతున్నాయి. దాదాపు 450 రోడ్లను అధికా రులు మూసివేశారు. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## రాజకీయాలకు కోర్టులు వేదిక కాదు!

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్,జస్టిస్ ఎన్‌వీ అంజరియా ధర్మాసనం జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని కోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటి షన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని, పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళ ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. ఈ పిటిషన్ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవే శపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేదాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతిచ్చిందని దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నా రని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ. 10లక్షల జరిమానా విధించింది.

# విదేశీ మద్యం, ముజ్రా, రేవ్ పార్టీలు

- ఎక్కడో పొలాల మధ్య నిర్వహణ?
- తాజాగా 3 రోజుల క్రితం ఐటీఉద్యోగి మేడిపల్లి సమీపంలో రేవ్ పార్టీ!
- భాగ్యనగరం చుట్టూ 30-40 కి.మీ.ల లోపు5 వందలపైగా ఫామ్ హౌజ్ లు
- బర్త్ డేపార్టీల పేరుతో దండిగాసొమ్ము చేసుకుంటున్న నిర్వాహకులు?
- మద్యం,డ్రగ్స్ సమకూరుస్తుండడం తో చాలామంది వచ్చి మజా?
- జనసంచారం లేని నిర్మానుష్య ప్రాంతాలు కేంద్రాలుగా రేవ్ పార్టీలు?
- బయటి జనాలకు అందులో ఏం జర్గుతుందో తెలిసే ప్రసక్తేలేని వైనం?
- డీజే సౌండ్లు ఖరీదైన కార్ల సందళ్ళతో కళకళలాడుతున్న ఫాంహౌజ్ లు
- ఆటా,పాటా హంగామాల మాటున అసాంఘీక కార్యకలాపాలు
- విదేశీ మద్యం పొరుగు రాష్ట్రాల యువతులతో అశ్లీల నృత్యాలు,
- పొలిటిషియన్లు,బినామీలఫాంహౌజ్ లు యధేచ్చగాఉపయోగిస్తున్న వైనం
- కట్టలకొద్దీ అక్రమ నగదు నిల్వలను దాచడానికి పొలిటిషియన్ల అడ్డా?



**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త:**
నగరానికి దూరంగా ఎక్కడో పొలాల మధ్య అంతగా జనసంచారం లేని నిర్మానుష్య ప్రాంతాల్లో విసిరేసినట్టుగా కనిపిస్తాయి. అవి ఎప్పుడో ఒకటీ అరా కార్లు రయ్యిన వచ్చిపోవడం తప్ప, బయటి జనాలకు అందులో ఏం జరుగుతుందో? తెలిసే ప్రసక్తే లేదు. అప్పుడప్పుడు వీకెండ్స్‌లో మాత్రం పరిసరాలు దద్దరిల్లిపోయేలా డీజే సౌండ్లు ఖరీదైన కార్ల సందళ్ళతో ఫాంహౌజ్‌లు కళకళలాడిపోతున్న కొన్ని ఆకర్షణీయంగా దర్శనమిస్తాయి మరికొన్ని నిర్మాణంలో ఉన్న భవంతుల్లాగా అనిపిస్తాయి. ఉన్నట్టుండి ఎక్కడో జరిగిన ఏదో అక్రమ లావాదేవీలకు, భారీ కుంభకోణాలకు ఇలాంటి వేదికగా పేరు బయటకొచ్చేసరికి ఉలిక్కిపడడం స్థానికుల వంతవుతుంది. ఆటా, పాటా హంగామాల మాటున అసాంఘీక కార్యకలాపాలకు నిలయాలుగా మారిపోయిన ఫాంహౌజ్‌ల కథాకమామిషూ ఏంటో చూస్తే విదేశీ మద్యాన్ని అందుబాటులో ఉంచడంతో పాటు పొరుగు రాష్ట్రాల యువతులతో ముజ్రా, రేవ్ పార్టీలకు ఫాంహౌజ్‌లు రిసార్టులు నిర్వహిస్తున్నారు. భాగ్యనగరం చుట్టూ 30-40 కి.మీ.ల పరిధిలోనే సుమారు 500లకు పైగా ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయి.కొన్ని ఫామ్‌హౌజ్‌లు, రిసార్టులు వ్యభిచార గృహాలుగా మారాయి. వీకెండ్స్ పలువురు తమ ఫామ్‌హౌస్ లను అద్దెకు ఇస్తున్నారు.లీజుకు తీసుకున్న వ్యక్తులు అందులో అసాంఘీక కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడకు వచ్చే అతిథులకు అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారు. బర్త్‌డే పేరుతో మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల యువతులతో అశ్లీల నృత్యాలు, అందు బాటులో విలాసవంతమైన స్టేలు చేయిస్తూ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్న నేపథ్యం. దీనికితోడు మద్యం, డ్రగ్స్ సమకూరుస్తుండడంతో చాలామంది ఇక్కడికి వచ్చి మజా చేస్తున్నారు.

**అసలెక్కడివీ రేవ్ పార్టీలు?**

60వ దశకంలో యూరోపియన్ దేశాల్లో మద్యం కోసం రేవ్ పార్టీలు నిర్వహించేవారు. 80వ దశకానికి వచ్చేసరికి పరిస్థితి మారింది. 90వ దశకంలో పార్టీల స్వరూపం పూర్తిగా మారి పోయి అసాంఘీక, చట్ట విరుద్ధ కార్యక్రమాలకు ఫామ్‌హౌజ్‌లు అడ్డాగా మారాయి. పోలీసులకు అందిన సమాచారంతో అడపాదడపగా దాడులు, కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ఈ దందాకు అడ్డు కట్ట పడటం లేదు. గత ఏడాదిలో ఫామ్ హౌజ్ లో జరిగిన రేవ్ పార్టీ పెద్ద దుమారమే రేపింది. ప్రస్తుతం రేవ్ పార్టీలను 24 గంటల నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. యువతులతో అశ్లీల నృత్యాలు చేయించడంతో పాటు వ్యభిచారం నిర్వహిస్తుండగా ఒక్కో కాల్ గర్ల్‌కు రూ. 10 నుంచి 25వేల వరకు చెల్లిస్తు న్నట్లు తెలిసింది. కొంతమంది ఈవెంట్స్ నిర్వా హకులు యువతులను వారం, నెల, వారీగా వేలు, లక్షల రూపాయల కాంట్రాక్ట్ కుదుర్చు కుని, పార్టీలకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం.

## మేడిపల్లి ఫామ్‌హౌజ్‌లో బర్త్‌డే పార్టీ

తాజాగా నగరానికి చెందిన ఐటీ ఉద్యోగి ఒకరు రెండు రోజుల క్రితం మొయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామ సమీపం లోని ఓ ఫామ్ హౌజ్ లో స్నేహితులకు బర్త్ డే పార్టీ ఇచ్చారు. ఈ వేడుకల్లో డ్రగ్స్ తో పాటు,అక్రమ మద్యం ఉపయోగించడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఇలా అడపాదడపగా ఎక్కడో ఒక చోట ఫామ్ హౌస్ లలో అక్రమ వ్యవహారాలు వెలుగు చూస్తున్నాయి కొంత మంది పాత నేరస్తులు పోలీసులనుంచి తప్పించుకోవడానికి నగర శివార్లలోని ఫామ్ హౌజ్ లను అడ్డాలుగా చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అలాగే కట్టలకొద్దీ అక్రమ నగదు నిల్వలను దాచడానికి కూడా కొంతమంది పొలిటిషియన్లు తమ బినామీల ఫాంహౌజ్ లను యధేచ్చగా ఉపయోగిస్తున్నారు. ఇక పలువురు రాజకీయ ప్రముఖులు,సినీ,వ్యాపార రంగాలకు చెందిన పెద్దలు, వారి పిల్లలు అమ్మాయిలకు మాయమాటలు చెప్పి తీసుకొచ్చి ఎంజాయ్ చేసేందుకూ ఇవి కేంద్రాలుగా మారుతున్నాయి. వీటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను అమర్చడం, పోలీసుల నిఘా పెంచడం వల్ల ఫాం హౌజ్ ల దురాగతాలను కొంతవరకు అరికట్టవచ్చని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.



# బీసీలపై కాంగ్రెస్‌ది దొంగ ప్రేమ

- 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్- నీలగిరివార్త :** 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా? సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి ముస్లింలకు అద నంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నా రని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసి రారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చి ద్దామా? అని సవాల్ విసిరారు.

## బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ డ్రామాలు : ఎంపీ వద్దిరాజు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** బీసీలను రిజర్వేషన్ల పేరుతో మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పూనుకున్నదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి తెలం గాణలో అధికారంలోకి వచ్చింది అని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక దిక్కుతోచని స్థితిలో రేవంత్ రెడ్డి మంత్రిమండలిని, పార్టీ ఎమ్మెల్యేలను, బీసీ సోదరులను వెంటబెట్టుకుని వచ్చి జంతర్ మంతర్ వద్ద డ్రామా చేస్తుండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలు, డ్రామా తో ఏ మాత్రం లాభం లేదు, బీసీలకు ఒరిగేదేమీ ఉండదు అని పేర్కొన్నారు.

## ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.

## కేసీఆర్‌ను అరెస్టు చేస్తే?

మొదటిపేజీ తరువాయి..

పట్టించు కోలేదు. కనీసం బీఆర్‌ఎస్ నేతలు కూడా పట్టించుకోలేదు. మరి కేసీఆర్ ను అరెస్టు చేస్తే ఎలా స్పందిస్తారన్నది బీఆర్‌ఎస్ నేతలకూ అంతు చిక్కడం లేదు.

**కేసీఆర్ కక్ష పూరితంగా అరెస్టు అని ప్రజలు భావిస్తేనే సానుభూతి?**

రాజకీయ నేతల అరెస్టులను ప్రజలు రెం దురకాలుగా చూస్తారు. ఒకటి నిజంగా అవినీతి లేదా తప్పు చేసి జైలుకెళ్లడం, రెండు కక్ష పూరితంగా అరెస్టుచేయడం ,ఏపీలో చంద్రబాబును అరెస్టు చేసినప్పు డు ఎలాంటి విచారణ ప్రక్రియ లేకుండా తప్పు ఏం చేశారో?చెప్పకుండా రాత్రికి రాత్రే అరెస్టు చేశారు. ఉద్దేశపూర్వకంగా జైల్లో పెట్టారు. ఈ విషయాలను ప్రజలు నమ్మారు. అందుకే ప్రజల నుంచి సానుభూతి వచ్చింది. కానీ కేసీఆర్ విషయంలో రేవంత్ సర్కార్ అలా చేయడం లేదు. ఆయన కాళేశ్వరం ద్వారా తెలంగాణ ప్రజల ఆస్తుల్ని దోచుకున్నారని ప్రజల ముందు పెడుతున్నారు. విస్తృత చర్చ చేస్తున్నారు. అరెస్టులు ఖాయమన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల వాళ్లను అరెస్టు చేసినప్పుడుకేసీఆర్ చేసిందేగా అని చాలా మంది సైలెంట్ అయిపోయే అవకాశం ఉంది. రియాక్షన్ కనిపించదు.

**బీఆర్‌ఎస్‌కి సానుభూతి రాకపోతే పార్టీ ఉనికికే పెనుప్రమాదం?**

బీఆర్‌ఎస్ పార్టీకి సానుభూతి వస్తుందా? లేదా? అన్న విషయమే కీలకం.ఇక్కడ రాదు అని చెప్పడానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు విపక్ష నేతల్ని వేధించడమే దీనికి కారణం. రేవంత్ రెడ్డిని ఎన్ని సార్లు జైళ్లలో పెట్టారో? చెప్పాల్సిన పని లేదు. ఆయన కుమార్తె పెళ్లికి కూడా కొన్ని గంటలపాటే వచ్చి వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత డ్రోన్ కేసులో అరెస్టు చేసి కరుడు గట్టిన నేరస్తుల మధ్య పెట్టారని కూడా వాపోయారు. ఇక బండిసంజయ్ కు ఓ ప్రశ్నాపత్నం వాట్సాప్ ఫార్వార్డ్ ను చూపించి అరెస్టు చేశారు. ఇవన్నీ ప్రజల మైండ్ లో ఉన్నాయి. చేసిన వాటికి ప్రతిఫలంగానే జరుగుతున్నాయని ప్రజలు అనుకునే ప్రమాదం ఉంది. ఇలా అనుకుంటే కేసీఆర్ అరెస్టు బీఆర్‌ఎస్ ఉనికి ప్రమాదం తెచ్చి పెడుతుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్ లో ఉంది.

**అరెస్టు వద్దని భావిస్తే సీఎం పట్ల సానుభూతి?**

కేసీఆర్ వయసు,ఆరోగ్య కారణంగా అరెస్టు చేయడం అనేది మంచి నిర్ణయం కాకపోవచ్చని ప్రభుత్వం భావిస్తే అరెస్టు చేయకుండానే విచారణ చేసే అవకాశం ఉంది. అదే చేస్తే వయసు,ఆరోగ్య కారణంగా అరెస్టు చేయడం అనేది మంచి నిర్ణయంకాదని భావిస్తే రేవంత్ రెడ్డి మంచితనంపైనే ప్రజల్లో సానుభూతి ఏర్పడుతుందని తీవ్రస్థాయిలో చర్చ కొనసాగుతోంది.

## అధికారంలోనూ ఆధిపైత్యం!

మొదటిపేజీ తరువాయి..

ఉన్న ఈ గ్రూపులు మళ్ళీ పురి విప్పి బహిరంగ బలప్రదర్శనకు సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో రెండువర్గాల మధ్య కుస్తీసాగుతోంది. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థలకు ఎన్ని కలు రాబోతు న్నాయి. ఈ సమయంలో అభ్యర్థుల ఎంపిక, వారిని గెలిపించు కోవడం వంటి అనేక అంశాలపై ఈ గ్రూపు రాజకీయాలు ప్రభావం చూపే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ సమయంలో ఇటువంటి వ్యవహారాలు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో పాటుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీ తలనొప్పులు తీసుకొస్తుందని అంటున్నారు. కాంగ్రెస్‌లో ఈ కల్చర్ కామనే అనే పాత ముచ్చటనే ముందుకు తెచ్చి, వ్యవహారాన్ని లైట్‌గా తీసుకుంటే అసలుకే ఎసరొస్తుందనే అభిప్రాయాలు ఉన్నాయి.

## ఇంకొన్ని రోజులు ఉండనీయండి

మొదటిపేజీ తరువాయి..

పదవిలోకి తీసుకోవద్దని పదవీకాలాన్ని పొడిగించవద్దని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రులు ఇటీవల వెల్లడించారు. అయితే రామకృష్ణారావు 2025 ఏప్రిల్ 30వ తేదీన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర సీఎస్‌గా కనీసం రామకృష్ణారావు మూడు నెలలు మాత్రమే పనిచేయడంతో మరో మూడు నెలల పాటు తన పదవీ కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం డీఓపీటీకి లేఖ రాసింది. కేంద్రం నుంచి అనుమతి రాని పక్షంలో తదుపరి సీఎస్ కోసం మూడుపేర్లను రాష్ట్ర ప్రభుత్వం పంపాల్సి ఉంది. నూతన సీఎస్ రేసులో ఐఏఎస్ జయేష్ రంజన్ పేరు ప్రధానంగా వినిపిస్తుంది.

## తెలంగాణే ఊపిరిగా ...

మొదటిపేజీ తరువాయి..

ప్రతీక, తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో వారి జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో మాజీ సీఎం కేసీఆర్ చేర్పించారని గుర్తుచేశారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ, భూపాలపల్లి జిల్లాకు వారి పేరు పెట్టడంతోపాటు, ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా నిర్ణయించారని,సార్.. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారి మార్గంలో పయనించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# హుకుంపేటలో కదంతొక్కిన యువగళం - జీపు జాతా

**దామషా పద్ధతి రిజర్వేషన్ వద్దు..!**

**100% రిజర్వేషనే ముద్దు !!**

**మహాధర్నా విజయవంతం చేయాలి.!**

**ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర**

హుకుంపేట నీలగిరి వార్త ప్రతినిధి

ఆగస్ట్ ఒకటి నుండి ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ మరియు ఆదివాసి నిరుద్యోగుల సంఘం చేపడుతున్న జీపు జాత హుకుంపేట మండలనికి చేరుకొంది. మండలంలోని ఒంటిపాక, పెదగరువు, పాతుకోట, లివిటి, సన్యసమ్మపాలెం, కొంతిలి, గూడా గ్రామాల మీదుగా సాగిన జిపుజాత మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించరూ,నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టారూ. స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ కో – కన్వీనర్ టి క్రిష్ణ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ, ఆదివాసి యువగళం జిపుజాతకు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియ జేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం లో బాగంగా అల్లూరి జిల్లా పర్యటనలో ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేష్ ప్రకటించాలన్నారు.మెగా డీఎస్సీ నుంచి ఆదివాసి ప్రాంత ఉద్యోగాలను మినహాయింపు చేసి, వాటిని ఆదివాసి అభ్యర్థులతో బర్తీ చేయాలని డిమాండ్ చేశారు.దామస ప్రతిపాదికన వీడి 100% రిజిస్ట్రేషన్ కల్పించాలన్నారు. ఎలక్షన్ ప్రచారం లో ఇచ్చిన హామీ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. గిరిజనులకు 100% ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాల రిజర్వేషన్ చట్టం గూర్చి ప్రకటన చేయాలన్నారు. ఆదివాసి ప్రాంతంలో నెలకొల్పు తున్న ఏకలవ్య విద్యా సంస్థల్లో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులన్నీ ఆదివాసులతో బర్తి చేయాలన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతానికి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు, చట్టాలు రాయితీలను పకడ్బందిగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.దానికి ముందు జీపు జాత రథ సారాదులు ధర్మాన పడాలు, రాధాక్రిష్ణ మాట్లాడుతూ ఆగస్ట్ ఒకటి నుండి 8వరకు, 8రోజులపాటు 8మండలంలోని 300 గ్రామాలు కలుపుకొని 400కిలో మీటర్లు జాత సాగుతుందన్నారు.పాడేరు ఐటిడిఎ ఆవరణలో 8న నిర్వహించే నిరుద్యోగ యువగళం బారి బహిరంగ సభ తో ముగుస్తుందన్నారు.వేలాదిగా అన్ని వర్గాల ఆదివాసులు కదిలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి డీఎస్సీ సాధన కమిటి కో కన్నీరు ధర్మానపడాల్ రాధాకృష్ణ.నిరుద్యోగుల సంఘం నాయకులు నారాయణ, భానుచందర్, నాయుడు, కృష్ణం పడాల్,సుధీర్, శంకర్, పృధ్వీ శ్యామల,భాగ్య ,వినయ్,తోపాటు గిరిజన సంఘం నాయకులు టి అప్పలకొండ పడాలు డీఎస్సీ ఎస్పరెన్స్, ఆదివాసి నిరుద్యోగులు, గిరిజనులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం జేబీపురానికి శాపం

**మంచినీటి పథకాలకు ఏర్పాటు చేయని విద్యుత్ లైన్**

**గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య**

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం పుణ్యమా అని జేబీ పురానికి శాపంగా చీడికాడ మండలం లోని జె.బి.పురం గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం లో భాగంగా గ్రామంలో త్రాగు నీటి పరిష్కారానికి రెండు బోర్ మోటార్లు షెడ్లు కాంట్రాక్టర్ సుమారుగా తొమ్మిది ముందు ఏర్పాటు చేశారు.గ్రామంలో త్రాగు నీటికి ఇబ్బందిగా ఉంది. కానీ ఆ మోటార్ షెడ్లకు విద్యుత్ సిబ్బంది బోర్ మోటార్లుకు విద్యుత్ ట్రాన్స్ఫర్లు ఏర్పాటు చేయకపోవడం తో ఆ బోర్ షెడ్లు నిరూపయోగంగా మారాయి. గ్రామ సర్పంచ్ గొల్లవెల్లి చిన్నమ్మలు, ఎంపీటీసీ ధర్మిశెట్టి స్వాతి గ్రామ పెద్దలు ఎన్ని మార్లు సంబంధిత చీడికాడ మండల విద్యుత్ ఏఈ కి చెప్పిన నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో గ్రామంలో తాగునీటి సమస్య రాజ్యమేలుతుందని గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు విలేకరులకు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి గ్రామం లో త్రాగునీటీ సమస్యను పరిష్కరించేందుకు మోటార్లుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి త్రాగునీరు అందించాలని సర్పంచ్ ఎంపీటీసీ కోరుతున్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

**ఏ ఐ టి యు సి డిమాండ్**

**కాంట్రాక్టర్ల నిలువ దోపిడిని అరికట్టాలి**

**కార్మికుల కష్టానికి ప్రతిఫలం అందించాలి**

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

ఉమ్మడి విశాఖ జిల్లాలో అల్లూరి, విశాఖ,అనకాపల్లి ప్రభుత్వం సి.హెచ్.సి, జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూర్టీ గార్డ్, ఫేస్ట్ కంట్రోల్ కార్మికులుకు బకాయి పడ్డ మూడు నెలలు జీతాలు ను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం అల్లూరి జిల్లా కన్వీనర్ జల్లి రాజబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ శానిటేషన్ కాంట్రాక్టర్ కార్మికులు పి.ఎఫ్. డబ్బులు కట్టకుండా కార్మికులు శ్రమను దోచుకుంటూ తిన్న గతం లో కానీ నేటి కాంట్రాక్టర్లు కానీ నేటికి న్యాయం చేయకుండా తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మండి పడ్డారు. ఈ విషయము పై ఉమ్మడి జిల్లాల ఉన్నత అధికారులు కు వద్ద వెళ్ళి అనేక సార్లు వినతి పత్రాలు అందించనప్పటికీ ఆందోళనలు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం కార్మికులకు అందటం లేదని వాపోయారు. ఇప్పటి కైన అధికారులు సంబందించిన ఆసుపత్రి లో థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లు లిస్ట్ లను బ్యాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులు ను కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు లో శానిటేషన్, సెక్యూరిటీ,పెస్ట్ కంట్రోల్ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తునప్పటికి కార్మికుల ఆరోగ్యానికి రక్షణ లేదని చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తూ దుర్భరమైన జీవితాన్ని గడుపు తున్నారన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అయిన కాంట్రాక్టర్ల కోరల్లో చిక్కుకున్న కార్మికులను కాంట్రాక్టర్ల యొక్క నిలువ దోపిడీ నుండి కాపాడి వారికి విముక్తి కలిగించే విధంగా కాంట్రాక్ట్ కార్మికులు అందరిని రెగ్యులర్



చేయాలని,కార్మికులు కనీస వేతనం అములు చేయాలని కోరారు.నేటికి కాంట్రాక్ట్ కార్మికుల్లో కొంత మందికి కనీసం పి.ఎఫ్ డబ్బులు తమ ఖాతాలలో జమ చేయటం లేదని ఆయన మండిపడ్డారు. బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని,కనీస వేతనాన్ని అమలు చేయాలనే అంశాలు ను పరిష్కారం చేయకుంటే ఆందోళనలు చేపడ తామన్నారు. వెంటనే సమస్యల పరిష్కార దిశగా కాంట్రాక్టర్లు ముందుకు రాకుంటే ఛలో విజయవాడ కార్యక్రమం కి కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా కో కన్వీనర్ అమర్ పాల్గొన్నారు.

# సంపద తయారీ కేంద్రాలను వినియోగించండి

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

సంపద తయారీ కేంద్రాలను సద్వినియోగపరిచి సంపద తయారు చేయాలని చీడికాడ ఎంపీడీవో వి హేమ సుందర రావు సూచించారు. బుధవారం మంచాల పంచాయతీ లో గల సంపద తయారీ కేంద్రాలను మంచినీటి పథకాలను ఆయన పరిశీలించారు. మంచినీటి పథకం చుట్టూ పరిశుభ్రంగా ఉండాలని పథకాన్ని ఎప్పటికప్పుడు కోరినేషన్ చేయాలని సురక్షితమైన తాగునీరు అందించాలని సూచించారు. అనంతరం సంప్రదాయ కేంద్రాన్ని పరిశీలించి కేంద్రం పరిసరాలు ముళ్ళ పొదలు నిండి ఉండడం, సంపద తయారీ కేంద్రాన్ని ఉపయోగించకపోవడం చూసి కార్యదర్శి పై మండిపడ్డారు. తక్షణమే సంప్రదాయ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి సంపద తయారు చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్యన్ని పరిశీలించి డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని నిలవ నీరు లేకుండా చూడాలని దోమల ఆవశ కేంద్రాలను నిర్మూలించాలని తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని సిబ్బందికి సూచించారు.




# కిలగాడ పంచాయతీలో పో

ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

కిలగాడ పంచాయతీ లోని పడాల పుట్, పలకరి పుట్ గ్రామాలలో రైతు సదస్సు, పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం లో జీవామృతం,ద్రవ జీవామృతం భీజామృతం.,రైతులు చేత తయారు చేయించి..పంటల పై ఏ విధంగా వాడాలో వివరించారు.ప్రకృతి వ్యవసాయ ద్వారా తయారు చేసే ఘన జీవామృతం.,ద్రవ జీవామృతం పిచికారీ.,వాటి ఉపయోగాలు.,అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ ఏడు వేల రూపాయలు మండల మొత్తం అందరి రైతుల బ్యాంకు ఖాతాలో వెయ్యటం జరిగిందన్నారు.ఎవరికైన పడక పోయినట్లైన రైతు సేవ కేంద్రం లో ఉండే వ్యవసాయ సహాయకులు కి తెలియచేయాలి.కరెక్షన్స్ చేసుకున్నాక ఆ రైతు వివరాలు గ్రీవెన్స్ నందు నమోదు చేసి పంపించటం జరుగుతుందని.పి ఎం ఎఫ్ బి వై క్రాప్ ఇన్సూరెన్స్ వరి పంటకి ఈ నెల 15.08.2025 వరకు రైతులు ఒక్క ఎకరాకు 646 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే ప్రకృతి వైప రిత్యాలు వంటి వలన నష్టం కలిగితే రైతుకి లాభం ఉంటుందని.రైతులకి ఎఫ్ పి ఓ(రైతు ఉత్పతి దారుల సంఘం ) వాటి ఉపయోగాలు వాటి వలన కలిగే లాభాలు.,మార్కెటింగ్ సదుపాయాలు.,రైతులకి కావలసిన వివిధ పని ముట్లు రైతు సేవ కేంద్రాల పరిధి లో నమోదు చేసుకోవచ్చు. పంట నమోదు కార్యక్రమం లో పండించి రాగులు .,కంది,రాజ్మా విత్తనాలు .,పంట దిగుబడులు పెంచటానికి సూచనలు ఇవ్వటం జరిగింది.బ్యాంకు నందు రైతులు తీసుకొనే లోన్స్ త్వరగా కట్టుకుంటే వడ్డీ తక్కువ పడుతుంది.,మళ్ళీ లోన్స్ కూడా పెంచి బ్యాంకు నందు తీసుకోవచ్చు.ఈ విధంగా వివిధ కార్యక్రమాల ద్వారా వ్యవసాయం ఉద్యాన వనం,పశు సంపద .,ప్రకృతి వ్యవసాయం.వాటి గురించి వివరించటం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శివ శంకర్ .ఆర్గనైజర్ ఆనంద్ .,వ్యవసాయ సహాయకులు నారేమని .,గ్రామ రైతులు పాల్గొన్నారు.




# ఈ నెల 13న మెగా జాబ్ మేళా

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

మాడుగుల నియోజకవర్గంలో ని దేవరాపల్లి హైస్కూల్ ఆవరణలో ఈనెల 13న మెగా జాబ్ మేళా నిర్వహి స్తున్నట్లు చీడికాడ ఎంపీడీవో వి హేమ సుందర రావు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వ వృత్తి నైపుణ్య శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, ఈ జాబ్ మేళాకు 11 కంపెనీలకు చెందిన ప్రతి నిధులు హాజరవుతారు అన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు, నిరుద్యోగులు తమ పేరును ముందుగా నమోదు చేయించుకుని జాబ్ మేళాను సద్వినియోగ పర్చుకోవాలని ఆయన సూచించారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# ట్రంప్ విపరీత ధోరణలకు సవాల్ విసరాలి !

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్వేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ

దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పీ ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# చేనేతపై చిన్నచూపు



తెలంగాణ ఉద్యమంలో చేనేత వర్గం కీలకంగా పనిచేసింది. గ్రామీణ జీవన విధానంలో వ్యవసాయరంగం తర్వాత ప్రధానమైన జీవనోపాధిగా చేనేత వెలుగొందుతున్నది. తెలంగాణ అస్తిత్వంలో పోచంపల్లి, గద్వాల, నారాయణపేట, సిద్దిపేట, దుబ్బాక, వరంగల్, కరీంనగర్ చేనేత వస్త్రాలు విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం చేనేత రంగాన్ని ఒక ప్రధాన ఆర్థిక వ్యవస్థగా గుర్తించి అప్పటి కేసీఆర్ ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసింది. చేనేత శాఖను కేటీఆర్ సమర్థవంతంగా నిర్వహించి చేనేత మరమగ్గాల రంగాల రెండింటిని అభివృద్ధి పరిచారు. కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు రంగాలను పూర్తిగా విస్మరించి చేనేత కార్మికుల ప్రయోజనాలను కాలరాస్తున్నది. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు మించి ఒక పథకం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తదాన్ని తీసుకురాలేదు.

చేనేత కార్మికులకు రుణమాఫీ రూ.లక్ష వరకు చేస్తామని చెప్పి నేటికీ అమలుచేయని దుస్థితి. నూలు సబ్సిడీ స్థానంలో చేనేత కార్మిక కుటుంబాలకు ఏటా రూ.24 వేల చొప్పున ఇస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ అమలుకు నోచుకోలేదు. ఈ పథకం ప్రతిపాదనలు గత ప్రభుత్వంలోనివే. చేనేత కార్మికుల త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని మూడేండ్ల కాలవ్యవధి నుంచి రెండేండ్లకు కుదించారు. గత ప్రభుత్వంలో విడుదల చేసిన త్రిఫ్ట్ ఫండ్ పథకంలోని నిధులను తాము విడుదల చేసినట్టుగా చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లింది. చేనేత దినోత్సవ సందర్భంగా నిపుణులైన చేనేత కార్మికులకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో అవార్డులను ప్రవేశపెట్టింది గత కేసీఆర్ ప్రభుత్వం.

పద్మశాలి సమాజం కోసం కోకాపేటలో రెండున్నర ఎకరాలు, ఆత్మగౌరవ భవనం కోసం రూ.5 కోట్లను గత కేసీఆర్ ప్రభుత్వం కేటాయించింది. నేటికీ ఈ భవనం నిర్మాణం మొదలు కాలేదు. శాసనసభ, శాసనమండలిలలో టీఆర్ఎస్ పక్షాన చేనేత వర్గానికి చెందిన వ్యక్తులు ఇద్దరు సభ్యులుగా ఉన్నారు. సామాజిక న్యాయం మాట్లాడే కాంగ్రెస్ పార్టీ పద్మశాలి సమాజానికి ఏ విధమైన ప్రాతినిధ్యం కల్పించలేదు. అవకాశం ఉన్న చేనేత మరమగ్గాల కార్పొరేషన్లకు కనీసం చైర్మన్లను కూడా నియమించలేదు. అట్టహాసంగా పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించి ఏడాది కావస్తున్నా నేటికీ నిధులను కేటాయించలేదు. సరి కదా చైర్మన్ నియామకం కూడా జరగలేదు.

ఇదంతా చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం నోటి మాటలతోనే సానుభూతిని చూపిస్తుంది తప్ప చేనేత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న దాఖలాలు మాత్రం కనిపించడం లేదు. ఇక ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని, టెస్కోకు పాలక మండలి ఎన్నికలు నిర్వహిస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఏమైందో చేనేత మంత్రి చెప్పాలి. ప్రాథమిక చేనేత సహకార సంఘాల నుంచి నేత కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాలను కొనుగోలు చేయడంలో టెస్కో పూర్తిగా విఫలమైంది. చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాలలో కనీసం 50 శాతం ప్రభుత్వం కొనుగోలు చేసి వారి ఉపాధికి భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఇదిలా ఉంటే సిరిసిల్లను ఉరిసిల్లగా మారుస్తున్నది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం. గత ప్రభుత్వం ఆత్మహత్యలకు నిలయమైన సిరిసిల్ల మరమగ్గాల రంగాన్ని పునర్నిర్మించి అభివృద్ధిపరిచేందుకు అనేక పథకాలను అమలుచేసింది. ఆత్మహత్యలు లేని సిరిసిల్లగా తీర్చిదిద్దింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతోమంది నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు.

బతుకమ్మ చీరలు ఆర్డర్ ఇవ్వడంలో ఆలస్యం చేయడం వల్ల అనేకమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. మరమగ్గాల రంగానికి సబ్సిడీతో కూడిన విద్యుత్తు సరఫరా ఆపివేయడంతో నేడు సిరిసిల్లలో సగానికి పైగా మరమగ్గాలు పనిచేయడంలేదు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రవేశపెట్టి రూ.వందల కోట్ల నిధులతో షెడ్లు నిర్మించింది గత ప్రభుత్వం. ఈ పథకాన్ని అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారన్న ఒకే ఒక కారణంతో సిరిసిల్లలో చేనేత కార్మికుల మీద కక్ష తీర్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకున్నది.

తనను గెలిపించలేదని అక్కడి కాంగ్రెస్ ఇంచార్జ్ మరమగ్గాల రంగం అభివృద్ధి కోసం ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టకుండా అడ్డుపడుతున్నారు. నేడు సిరిసిల్లలో ఉపాధి లేక చేనేత కార్మికులు తిరిగి మహారాష్ట్రకు, గుజరాత్‌కు వలసలు పోయే పరిస్థితి దాపురించింది. నిజంగా చేనేత కార్మికుల మీద చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి సిరిసిల్ల నేత కార్మికుల సమస్యల మీద హౌజ్ కమిటీని ఏర్పాటుచేసి పరిష్కరించాలి.

# అన్యాయ విచారణ



న్యాయానికి అర్థం మారిపోతున్నది. కర్ర ఉన్నోనిదే బర్రె అన్నట్టుగా న్యాయమూ అదే కోవలోకి జారిపోతున్నది. కారణాలు ఏమిటో, పరిమితులు ఏమిటో తెలియదు కానీ, అధికార బలానికి అతీతంగా వ్యవహరించాల్సిన వ్యవస్థలు కూడా పక్షపాత ధోరణితో తీర్మానిస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికే అందుకు తాజా ఉదాహరణ. ఈ నివేదికలోని విషయాలేవీ అధికారికంగా బయటకు రాలేదు. కానీ, ఘోష్ కమిషన్ నివేదిక పేరిట ప్రభుత్వం ఉటంకిస్తున్న వ్యాఖ్యలు విస్తుగొల్పడమే కాకుండా విపరీతంగా కనిపిస్తున్నాయి.

ఒక న్యాయాధికారిగా, రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జిగా ఇరువైపుల వాదనలు విని న్యాయసమ్మతమైన నివేదిక రూపొందించాల్సిన జస్టిస్ ఘోష్ కేవలం రాష్ట్ర ప్రభుత్వం, అధికారపక్షమైన కాంగ్రెస్ వాదనలను నివేదిక నిండా పొందుపర్చి అన్యాయంగా వ్యవహరించారు. ఇవతలి పక్షం సమర్పించిన పత్రాలను, నివేదికలను కమిషన్ పట్టించుకోలేదు. ఇదంతా గమనిస్తుంటే ప్రభుత్వం సరఫరా చేసిన అబద్ధాలతో ఏకపక్ష నివేదికను వండివార్చిందనిపించక మానదు.

కమిషన్ పనితీరు మొత్తంగా వివాదాస్పదంగానే ఉన్నది. వాంగ్మూలాల ఉటంకింపులు, పత్రాల ప్రస్తావనలు ఒక నిర్దేశిత లక్ష్యంతో పని చేసిందని తెలియజేస్తున్నాయి. సాంకేతిక అంశాల కన్నా రాజకీయాలకే కమిషన్ ప్రాధాన్యం ఇచ్చినట్టు పైకి తెలుస్తూనే ఉన్నది. అందుకు తుమ్మిడిహట్టి గురించి చేసిన వ్యాఖ్యలే తార్కాణం. కమిషన్ పరిశీలనాంశాల్లో లేని ఈ ప్రతిపాదన గురించి ప్రస్తావించడం ప్రస్తుత పాలకవర్గానికి పనిగట్టుకుని వంత పాడటమే అవుతుంది. మూడు బరాజ్‌ల గురించి తేల్చమంటే దేనికీ సంబంధం లేని తుమ్మిడిహట్టిని ఎందుకు ముందుకు తెచ్చినట్టు? కేవలం కేసీఆర్‌ను తప్పుబట్టడమే లక్ష్యంగా వండివార్చిన రాజకీయ నివేదిక ఇది. ఉచితానుచితాలు, న్యాయాన్యాయాలు నిష్పక్షపాతంగా విచారించి లెక్కతేల్చాల్సిన తీర్పరి వ్యవహరించాల్సిన తీరు ఇది కాదు.

ఆ సంగతి అలా ఉంచితే 'తాంబూలాలిచ్చేశాను తన్నుకు చావండి' అన్నట్టుగా కమిషన్‌కు సారథ్యం వహించిన పెద్దమనిషి 'నా పని అయిపోయింది' అంటూ నోరు మెదపకుండానే వెళ్లిపోవడం విడ్డూరం. ఈయన కంటే ముందుగా కరెంట్ కమిషన్ పెద్దగా నియమితుడైన పెద్దమనిషి మీడియా ముందు మాట్లాడి, పూర్వనిర్ధారిత అభిప్రాయాలతో అడ్డంగా దొరికిపోయి, ఆపై తప్పుకోవాల్సి వచ్చిన ఉదంతం గుర్తుండే ఉంటుంది. ఆ సంగతి అలా ఉంచితే ప్రస్తుతం ప్రభుత్వం ఘోష్ కమిషన్ నివేదికను బహిర్గతపర్చకుండా అందులో తనకు అనుకూలమైన కొన్ని పేజీలను పట్టుకొని హంగామా చేస్తున్నది. నివేదికపై తలెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కమిషన్ చైర్మన్ తాలూకు గతకీర్తి వెనుక దాక్కుని రాళ్లు వేయాలని చూస్తున్నది. గొప్పవాళ్లు ఇచ్చిన నివేదికలు గొప్పగా ఉండాలని ఏమీ లేదు. గతంలో శ్రీకృష్ణ కమిటీ తెలంగాణకు పచ్చి వ్యతిరేకంగా నివేదికలో కొన్ని అంశాలు చేర్చి, వాటిపై 'రహస్య' ముసుగు కప్పింది. అందులోని సంగతులు తెలుసుకున్న న్యాయస్థానం కమిటీపై మండిపడిన సంగతి తెలిసిందే. అందులో గిలికిన చిలకపలుకులు అంత దుర్భరంగా ఉన్నాయన్న మాట. ప్రస్తుత చర్చలోని కమిషన్ కూడా ఇలాంటి వివాదాలకు అతీతం కాదనే చెప్పాలి. ఒక భారీ నీటిపారుదల ప్రాజెక్టులో తప్పులు జరిగాయని, అందుకు రాజకీయ నాయకత్వానిదే బాధ్యత అని చెప్పడంలోనే తిరకాసు ఉన్నది. అన్నింటిని వదిలిపెట్టి అప్పటి సీఎంను లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉద్దేశం ఏమై ఉంటుంది?

ఒక మహానేత కన్న మహోన్నత జలస్వప్నం కాళేశ్వరం. మాజీ మంత్రి హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో చెప్పినట్టుగా కాళేశ్వరం చిన్నాచితకా వ్యవహారం కాదు. అది ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ ఎత్తిపోతల ప్రాజెక్టు. మూడు బరాజ్‌లు, ఏడు లింకులు, భారీ రిజర్వాయర్లతో కూడిన బృహత్తరమైన జలశిఖరం. అది అనేకమంది నిపుణుల మేధోమథనంతో, ఆపై కేంద్ర జలసంఘం వంటి ఉన్నతస్థాయి పర్యవేక్షక సంస్థల అనుమతులతో నిర్మితమైంది. అందులో ఒకటిన్నర పిల్లర్ దెబ్బతినడం మినహా ఇంతవరకు వేరే నష్టమేదీ జరుగలేదు. దానిని సాకుగా చూపుతూ మొత్తంగా ప్రాజెక్టునే పండబెట్టడం ఒకెత్తయితే, అప్పటి రాజకీయ నాయకత్వంపైనే బురద జల్లడం మరొకెత్తు. పైగా ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతుల గురించి కమిషన్ ఏమైనా చెప్పిందా? ఎక్కడో గోడకు చిన్న పగులు కనిపించిందని మొత్తంగా ఇంటినే కూల్చేసుకుంటామా? చిన్నచిన్న మరమ్మతులు చేసి పొలాలకు నీటిని పారించవచ్చు కదా? భారీగా ప్రజాధనంతో కట్టిన భారీ ప్రాజెక్టును ఏదో వంకతో పడావు పెట్టి చోద్యం చూడటం భావ్యం కాదని కమిషన్ కనీసం చెప్పాల్సింది.

# అమ్మతనాన్ని అమ్ముకున్న నమ్రత

## - ఫర్టిలిటీ సెంటర్లపై నమ్మకం కోల్పోయేలా చేసిన సృష్టి

అమ్మతనాన్ని కూడా అమ్ముకోవడమెలాగో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చూపించారు. ఇందులో బయటపడ్డ నిజాలు ఇప్పుడు విపరీత ధోరణలును బయటపెట్టాయి. ఇలాంటి సెంటర్లు ఎన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలపైనా దృష్టి సారించాలి. సరోగసీ పేరుతో ఇతరల పిల్లలను అప్పగించి లక్షల్లో దండుకోవడమనే వ్యాపారంలో నమ్రత బాగా ఆర్జించారు.

కొన్నేళ్ల క్రితమే మోసాలు బయటపడి నమ్రత లైసెన్స్ రద్దు కావడంతో ఆమె ఇతర వైద్యులను బినామీగా పెట్టుకుని వారి పేరిట లైసెన్స్ తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్ణాటక, ఒడిసా, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో సృష్టి ఫర్టిలిటీ– సెంటర్ శాఖలు నిర్వహిస్తున్నట్లు– పోలీసులు గుర్తించారు. ఎంతోమంది దంపతులను సరగసీకి ఒప్పించిన డాక్టర్ నమ్రత.. ఒక్కో జంట నుంచి రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు దోచుకున్నట్లు– పోలీసులు గుర్తించారని తెలిసింది. అనేక కోణాల్లో విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు– పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు– తెలుస్తోంది. నమ్రత ముఠాలో కీలక పాత్ర పోషించి కల్యాణి, సంతోషిలను పోలీసులు విచారిస్తున్నారు. ఇప్పటికే 15 మందిని అరెస్టు చేయగా.. మరికొందర్ని అరెస్టు చేయవచ్చని సమాచారం.ఈ క్రమంలో పోలీసుల విచారణలో సికింద్రాబాద్ సృష్టి ఫర్టిలిటీ– సెంటర్ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ప్రధాన నిందితురాలు, ఆ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆమెను ఐదు రోజులు కస్టడీకి తీసుకుని విచారించిన గోపాలపురం పోలీసులు... సృష్టిలో మోసాలపై కీలక విషయాలు రాబట్టినట్లు– తెలిసింది.

# ముస్లింల రిజర్వేషన్ కోసమే ఈ ధర్నా

**జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా బీసీల హక్కుల కోసం కాదు**

**మైనారిటీ ఓట్ల కోసమే ముస్లిం డిక్లరేషన్ను అమలు చేయాలనుకుంటుంది**

**బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 100 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప బీసీల కోసం కానేకాదు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పింది. మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోంది. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైంది.

**పార్టీ లైన్ :**

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా అసలైన ఉద్దేశ్యం బీసీల హక్కుల పరిరక్షణ కాదు.. ముస్లిం రిజర్వేషన్లకోసమే. ఈరోజు న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా, బీసీల హక్కుల కోసం కాదు. ఇది ముస్లింలకు రిజర్వేషన్ల అమలును లక్ష్యంగా పెట్టుకున్న కార్య క్రమమే తప్ప, బీసీలపై చిత్తశుద్ధితో పోరాటం కాదు.కామారెడ్డి డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ ఇప్పుడు బీసీ బిల్లు పేరిట అందులో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కట్టబెట్టాలని చూస్తోంది. అంటే అసలు 42 శాతంలో బీసీలకు అందేది కేవలం 32 శాతం మాత్రమే! కాంగ్రెస్ పార్టీ తామే ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ నుంచి మాట తప్పింది. మైనారిటీ ఓట్ల కోసమే ముస్లిం డిక్లరేషన్ అమలు చేయాలనుకుంటోంది. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే ఈ ధర్నాకు బీసీల మద్దతు కనిపించడం లేదు. కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు... ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామంటే మాత్రమే మేము మద్దతు ఇస్తాం. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? ఉమ్మడి ఏపీ, తెలంగాణాలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? రాష్ట్ర కేబినెట్ లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? లోక్ సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో కాంగ్రెస్ సమాధానమివ్వాలి. మీరు బీసీలకు హక్కుల గురించి మాకు నీతులు చెప్పాలనుకోవడం అపహాస్యం కాకపోతే మరేమిటి? ముస్లిం ఓట్ల కోసమే కాంగ్రెస్ బీసీల నెపం తీసుకుంటూ, రిజర్వేషన్లను మళ్లిస్తోంది.కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుండి తప్పుకోవాలనుకుంటున్న కాంగ్రెస్ యూపీ, బెంగాల్, బీహార్ తరహాలోనూ తెలంగాణలోనూ కాంగ్రెస్ కు కనుమరుగవడం తథ్యం దేశానికి తొలి బీసీ ప్రధానిని చేసిన ఘనత బీజేపీదే. ఇప్పటివరకు 27 మంది బీసీలను కేంద్ర మంత్రులుగా, అనేక రాష్ట్రాల్లో బీసీ సీఎంలుగా నియమించిన ఘనత కూడా బీజేపీదే.అదే కాక, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పదవిని సాధించి పెట్టింది. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం చేస్తూ, బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పించుకోవాలని చూస్తోంది కాంగ్రెస్. తెలంగాణలో హిందువులను మైనారిటీలుగా మార్చాలన్న కుట్ర చేస్తోంది. పక్కా పథకంతో తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా మార్చాలన్న కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతోంది. 100 శాతం ముస్లింలకు రిజర్వేషన్లను అమలు చేసి, హిందువులను వెనుకబెట్టాలన్నది వారి దురుద్దేశం. ఇది అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధం.కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పే రోజు రాబోతుంది. బీసీ రిజర్వేషన్ల నెపం కేంద్రంపై మోపి తప్పించుకునే ప్రయత్నాన్ని బీసీ సామాజిక వర్గాలు చూస్తూ ఊరుకోవు.ఉత్తరప్రదేశ్, బెంగాల్, బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎలా కనుమరుగైందో, తెలంగాణలోనూ అదే జరగనుంది. బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను భూస్థాపితం చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు ప్యాట శంకర్, మోహన్ రెడ్డి ,రాఘవేందర్, గురుపాదప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కాంగ్రెస్ పోరుబాటలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కాంగ్రెస్ పోరు బాట కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆధ్వర్యంలో శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేయడం జరిగిందని అదేవిధంగా పార్లమెంటులో ఈ బిల్లుకు మోడీ సహకరించి బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ మెంబెర్ జాఫర్ , శ్రీనివాస్ ముదిరాజ్, గోవర్ధన్, బోయిని శివయ్య మందుల శ్రీనివాస్, వెంకట్ యాదవ్, వెంకటయ్య గౌడ్,అజీమ్ తదితరులు పాల్గొన్నారు



# 75% సబ్సిడీ తో పశుగ్రాస గడ్డి విత్తనాలు

**- జిల్లా పశు వైద్య అధికారి సదానందం**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



పాడి రైతులు తమ భూములలో పశుగ్రాసం సాగుచేయడం కోసం పశుసంవర్ధక శాఖ ద్వారా 75% సబ్సిడీ పై మేలుజాతి హైబ్రీడ్ గడ్డి విత్తనాలు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా పశు వైద్యాధికారి సదానందం ఒక ప్రకటనలో తెలియజేశారు.5 కేజీల మినీకిట్స్ పూర్తి ధర రూ.500 కాగా సబ్సిడీ రూ.375 పోను రైతులు చెల్లించ వలసిన ధర రూ.125/- పశువుల మేత కోసం పశుగ్రాసభూములు తక్కువ అయిన ఈ రోజులలో పాడి రైతులు తనకున్న కొద్దిపాటి భూమిలోనే సంవత్సరం పొడుగునా గడ్డి అందుబాటులో ఉంచుకొని అదికంగా గడ్డి ఉత్పత్తి పొంది అదికంగా పాలు ఉత్పత్తి చేసుకొని రైతులు ఆర్థికంగా ఆరోగ్యంగా లాభాలు పొందవచ్చు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం వినతి పత్రం అందజేత

హయత్ నగర్ నీలగిరి వార్త :

బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 250 గజాల ఇంటి స్థలం, రూ. 25 వేల పెన్షన్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్ గారిని కలిసి మెమోరాండం అందజేశారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగే విష్ణువర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్ , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసు పల్లి వీరేశం ,నక్క జంగయ్య గౌడ్ ,ఇబ్రహీంపట్నం ఇంచార్జ్ దక్షిణ తెలంగాణ కన్వీనర్ దుగ్గాణి శ్యామల అదేవిధంగా అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు జోర్క రాము ముదిరాజ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అందె కర్ బాబూలాల్ , చిత్రం కృష్ణ పెద్ద అంబర్పేట్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఎల్బీనగర్ ఇంచార్జ్ భాను ప్రకాష్ రెడ్డి కాటిపాక స్కైలాబ్ ,వరలక్ష్మి ,నీరజ ,రాధ, సురేష్ దుబ్బాక బచ్చు గళ్ళ రమేష్ , రాజు నాయక్ పెద్ద ఎత్తున ఉద్యమకారులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 06

ఎల్కతుర్తి మండల ఎంపీడీవో విజయ్ కుమార్ మరియు సుధా మాధవి గార్ల ఏకైక పుత్రిక విష్ణు ప్రియ వివాహం హన్మకొండలోని ఏ ఆర్ ఆర్ గార్డెన్ లో జరుగగా నూతన వధువరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు సుఖినే సంతాజి యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మంద సుమన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ మాజీ మండల యూత్ అధ్యక్షుడు హింగే శ్రీకాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు ఎస్సీ సెల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శనిగరం వెంకటేష్ ఎస్సీ సెల్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి శనిగరం స్వరూప సితార హెూటల్ రమేష్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు




# మృతుని కుటుంబానికి ఉపాధ్యాయుల చేయుత

**- 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎల్కతుర్తి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు**

**- మృతుని పిల్లల ఉన్నత చదువులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**- మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ లలిత చైర్మన్ జననీ**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 06

మండలంలోని చింతలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబమైన కందుకూరి వీరభద్రయ్య పెద్దల్లుడు రాపాక రమేష్ వయసు సుమారు 30 ఇటీవలే అనారోగ్యముతో మృతిచెందగా విషయం తెలుసుకోని వారి కుటుంబానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన ఎల్కతుర్తి మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ లలిత వారి ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ అనారోగ్యంతో మరణించడం బాధాకరమైన విషయం అని అన్నారు మా ప్రభుత్వ మోడల్ స్కూల్ లో చదువుకుంటున్న వారి పిల్లల ఉన్నతమైన చదువులకు ఆర్థికంగా అన్ని విధాలుగా కృషి చేస్తామని మృతుని భార్య మమతకు హామీ ఇచ్చారు మృతుడు రాపాక రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లలిత తో పాటు మోడల్ స్కూల్ చైర్మన్ జననీ ఉపాధ్యాయులు గ్రామ సమైక్య సంఘం వివో ఏ మహమ్మద్ అమీనా గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# మూతపడ్డ కేంద్ర సహకార బ్యాంకు ఎ.టి.ఎం. పట్టించుకోని అధికారులు ఇబ్బందుల్లో వినియోగదారులు

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం పట్టణంలో గల ది.జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఏటీఎం గడిచిన మూడు నెలలుగా మూత పడిందని బ్యాంకు వినియోగదారులు, రైతాంగం ఆరోపిస్తున్నారు. ఏటీఎం మూతపడి మూడు నెలలు అయినప్పటికీ బ్యాంకు అధికారులు పట్టించుకోపోవడం వెనుక అనేక అనుమానాలు తలెత్తు తున్నాయి. చోడవరం చుట్టుపక్కల సుమారు 40 కోఆపరేటివ్ బ్యాంకు వినియోగదారుల లావాదేవీలు నడిపిస్తున్న ఈ ప్రాంతంలో సహకార బ్యాంకు ఇదొక్కటే. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు, ప్రభుత్వ పథకాలు సహకార పాలు డైరీ లో సభ్యుల ఖాతాల లావాదేవీలు నిరంతరం సాగుతుండేవి. మూడు నెలలుగా ఏటీఎం మూతపడడంతో ఖాతాదారులు, సహకార రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఖాతాదారుల ఇబ్బందుల పై జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారులు నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు తక్షణమే ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించి ఏటీఎం ను తెరిపించి ఖాతాదారుల లావాదేవీలు సులభతరం చేయవలసిందిగా కోరుతున్నారు.




# తల్లి పాలే బిడ్డకు అమృతం తల్లి పాల వారోత్సవాలలో బాగంగా బాలింతలకు అవగాహన

నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 6:

తల్లి పాలు బిడ్డకు అమృతం అని అంగన్వాడీ టీచర్ సత్య అన్నారు. మానూర్ మండలం లోని తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుదవారం రోజు తిమ్మాపూర్ అంగన్వాడీ టీచర్ %జు%. సత్య,తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సత్య, దామరగిద్ద అంగన్వాడీ టీచర్ ఎన్.నిర్మల లు మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించడం జరిగింది, తల్లి బిడ్డకు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలు ప్రత్యేకత ను గురించి అవగాహన కల్పించడం జరిగింది, బిడ్డరోగ్యనికి డబ్బ పాలు మంచిది కాదని,తల్లి పాలే శ్రేయస్కరం అని చెప్పడం జరిగింది, అలాగే తల్లి బిడ్డకు వ్యక్తిగత శుభ్రత మరియు భద్రత కోసం అవగాహన కల్పించడం జరిగింది బిడ్డకు 6 నెలలు పూర్తి అయ్యేదాకా తల్లి పాలు మాత్రమే పట్టించాలి,6 నెలలు పూర్తి అయిన తర్వాత నే తల్లి పాలతో పాటు అదనపు హహారం ఇవ్వాలి, తల్లి కూడా పౌష్ఠిక ఆహారం తీసుకోవాలి ఆకుకూరలు,పాలు గుడ్లు రోజువారీ ఆహారంలో తప్పకుండా ఉండేలా చూస్కోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది,





# దేవరకొండ పురపాలకలో జయశంకర్ జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సమాజానికి గొప్ప దిక్సూచి అని దేవరకొండ పురపాలక కమిషనర్ వై సుదర్శన్ అన్నారు. దేవరకొండ పురపాలక సంఘం నందు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ రాకేష్, వార్డు అధికారులు పాల్గొన్నారు.



# పర్వతాలను అభినందించిన హెచ్.సి.యు. వీసీ. బి.జె. రావు

దేవరకొండ నీలగిరి వార్త

పంబాల కులానికి ప్రత్యేకమైన సంప్రదాయ కళా రూపమైన పంబ కళపై నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పంబాల పర్వతాలు జరిపిన లోతైన పరిశోధనకు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి విశేష అభినందనలు లభించాయి. పంబాల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్థితిగతులను సాంప్రదాయ కళల దృష్టికోణంలో విశ్లేషిస్తూ, ఈ పరిశోధన నూతన కోణాన్ని ప్రతిపాదించింది.ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన పంబాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రంగా తీసుకుని, పర్వతాలు పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, నాణ్యమైన విద్య మరియు శాశ్వత పరిష్కారాల వంటి అంశాలను విశ్లేషించారు.పంబ కళలను ప్రోత్సహించే కార్యక్రమాల ద్వారా పంబాల వంటి వెనుకబడిన కులాలకు ఆదాయ వనరులు కలిగే అవకాశం ఉందని, తద్వారా వారసత్వ కౌశల్యాలు కాపాడబడతాయని ఈ పరిశోధనలో పేర్కొనబడింది. ఆర్థిక స్థిరత పెరిగితే పౌష్టికాహార సమస్యలు తగ్గిపోతాయని, విద్యా అవకాశాలు పెరిగితే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. పట్టణీకరణ నేపథ్యంలో వంశ పారంపర్యంగా వస్తున్న కళలు రూపాంతరం చెందుతున్న పరిస్థితిలో, వాటిని రక్షించటం అత్యవసరమని ఈ పరిశోధన సూచిస్తోంది. ఈ పరిశోధనను పూర్తిగా పరిశీలించిన అనంతరం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి. జె. రావు "ఈ అధ్యయనం ప్రజల జీవనవిధానాన్ని, వారసత్వ కళలను అభివృద్ధి లక్ష్యాల దృష్టిలో నిలుపుతూ చేసిన అరుదైన ప్రయత్నం" అని ప్రశంసించారు. తెలుగు శాఖాధ్యక్షులు ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు ఈ పరిశోధనను "సాంప్రదాయ కళల పరిరక్షణకు మార్గదర్శిగా నిలుస్తుంది" అని



అభివర్ణించారు. పరిశోధనకు పర్యవేక్షకులుగా వ్యవహరించిన డా. దార్ల వెంకటేశ్వరరావు ఈ అధ్యయనం "విచారశీల అధ్యయనాలకు ఓ మైలురాయి" అని అభిప్రాయపడ్డారు. దక్షిణ భారతదేశంలో పర్యటించి నిబద్ధతతో ఈ పరిశోధనను పూర్తి చేసినందుకు పర్వతాలను విశ్వవిద్యాలయ వర్గాలు హృదయపూర్వకంగా అభినందించాయి. సాంప్రదాయ కళలను ఆధారంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో వాటి పాత్రను ఆవిష్కరించే ఈ తరహా పరిశోధనలు, అట్టడుగు వర్గాల చైతన్యానికి ప్రేరణగా నిలవనున్నాయని విద్యావేత్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ఐఐటి పుస్తకాలు అందజేత కళాశాలకు పుస్తకాలను అందజేసిన రిటైర్డ్ లెక్చరర్ పగిడిమర్రి గురునాథం

దేవరకొండ నీలగిరి వార్త

విద్యార్థులు కష్టపడి చదివితేనే పోటీరంగంలో రాణించగలుగుతారని దేవరకొండ గిరిజన బాలికల ప్రతిభా కళాశాల (బాలికల) ప్రిన్సిపాల్ ఎస్ కళ్యాణి అన్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ రిటైర్డ్ లెక్చరర్ గురునాథం అందించినటువంటి పుస్తకాలను లైబ్రరీకి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పుస్తకం లక్ష్యసాధనకు ఎంతో దోహదపడుతుందని ప్రతి అంశంలో విద్యార్థులు రంగ ప్రవేశం చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రిటైర్డ్ లెక్చరర్ గురునాథం మాట్లాడుతూ తాను పుట్టిన ఊరిలో విద్యార్థులకు అందిస్తున్నారని తెలిపారు. తాను మొదటి నుండి ప్రభుత్వ పాఠశాల లలో విద్యను అభ్యసించానని విద్యార్థినిలు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ కళ్యాణి, అధ్యాపక బృందం ,ఉపాధ్యాయులు లైబ్రేరియన్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల బాలికల లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి స్ఫూర్తిదాయకమైనటువంటి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణ రథం వాల్ పోస్టర్ విడుదల

దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ వాసవి కళ్యాణ మండపంలో స్వర్ణ రథ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్ణ రథం ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక మరియు వాల్ పోస్టర్ను బుధవారం ఆవిష్కరించారు.

ఈనెల 17 ,18 తారీకులలో స్వర్ణ రథం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ కమిటీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య కార్యదర్శి వనపర్తి మురళి కోశాధికారి వాసా వెంకటేశ్వర్లు కార్యనిర్వాహక కార్యదర్శి రాచమల్ల వెంకటేశ్వర్ల తో పాటు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిదేళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి మహిళా విభాగ్ అధ్యక్షులు గార్లపాటి రజిని ప్రపంచ ఆర్యవైశ్య మహిళా విభాగ్ పట్టణ అధ్యక్షులు చిదేళ్ల శ్రీదేవి కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య నేరేడుగొమ్ము మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలిశెట్టి చంద్రశేఖర్ చందంపేట మండల ఆర్యవైశ్య సగం అధ్యక్షులు దొడ్డి మురళి ఉప్పల శ్రీనివాసులు నీలా సంజీవ కుమార్ మహిళా సంఘం సభ్యులు స్వర్ణ రథం కమిటీ సభ్యులు దేవరకొండ అన్ని సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలి: బీసీవై పార్టీ



భారత చైతన్య యువజన పార్టీ
BHARATHA CHAITANYA YUVAJANA PARTY
भारत चैतन्य युवजन पार्टी
బహుజన చైతన్యం - యువజన పోరాటం
BCY పార్టీ - RCY పోరాటం
No. 8-2-268/C/15, Arora Colony Phase I, Road No. 3, Banjarahills, Hyderabad - 500034.
Website: www.bcyparty.org

Date : 06-08-2025

Respected Revanth Reddy Garu,

We, on behalf of the Bharatha Chaitanya Yuvajana Party, respectfully submit this representation demanding the renaming of Rajiv Gandhi International Airport, Shamshabad, as Prof. Kothapalli Jayashankar International Airport, in honor of the eminent ideologue, visionary academician, and distinguished leader of the Telangana statehood movement, Prof. Kothapalli Jayashankar Garu. His unparalleled contribution to the cultural, political, and educational empowerment of Telangana is deeply rooted in the collective consciousness of its people. As the intellectual cornerstone of the Telangana movement, he devoted his entire life to the pursuit of identity, self-respect, and justice for the region. Renaming the state's principal international gateway in his memory would be a rightful tribute and a necessary historical correction that aligns with the democratic aspirations of the people of Telangana.

It is a matter of serious concern and political injustice that Telangana's premier international airport continues to bear the name of a leader who neither represented the region's aspirations nor contributed to its formation. The people of Telangana rightfully expect to see their own ideological architect honored at this global gateway. Naming the airport after Prof. Jayashankar is not merely a symbolic gesture but a legitimate recognition of Telangana's historic struggle, cultural identity, and enduring political pride.

We urge the Government of Telangana to act decisively in accordance with the sentiments of the people and immediately initiate the official process of renaming. The proposal must be placed before the concerned authorities and pursued with the seriousness and urgency it deserves. The Bharatha Chaitanya Yuvajana Party will continue to champion this demand until justice is delivered and the self-respect of Telangana is upheld in both word and action.

BODDU VENKANNA YADAV
In Charge: Miryalaguda

మిర్యాలగూడ/ ఆగస్టు 6/ నీలగిరి వార్త

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పేరును శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయానికి పెట్టాలని భారత చైతన్య యువజన పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసింది. తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే విమానాశ్రయ పునఃనామకరణ ప్రక్రియ ప్రారంభించాలి అని బీసీవై పార్టీ డిమాండ్ చేసింది. ఈ మార్పు తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం అవుతుందని నియోజక వర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకన్న యాదవ్ తెలియజేసారు.

# ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనానికి శంకుస్థాపనచేసిన

## తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య" "రాష్ట్రకార్యదర్శి ఏ లక్ష్మీ నరసింహారావు"

మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 06

మునగాల:మండలకేంద్రంలో తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులసంఘం ఆధ్వర్యంలో సుమారు 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న భవనానికి శంకుస్థాపన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య,కార్యదర్శి లక్ష్మీనరసింహరావు,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ,ప్రధానకార్యదర్శి రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, పందిరి నాగిరెడ్డి, సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు, మెదరమెట్ల వెంకటేశ్వరరావు,ఉప్పుల యుగేందర్ రెడ్డి,అంకతి అప్పయ్య, ఉప్పుల జానకిరెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు,దేవరం వెంకటరెడ్డి, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి,అర్వపల్లి శంకర్, వేమూరి సత్యనారాయణ, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు ,మునగాల సంఘ సభ్యులు, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.






# అక్కడ దేశం కోసం ఇక్కడ భూమి కోసం - మాజీ జవాన్ల పోరాటం

దేవరకొండ నీలగిరి వార్త

దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేసిన సైనికులు ఉద్యోగ విరమణ అనంతరం సైతం దేశం కోసం1994 లో తిరిగి మళ్లీ సైన్యంలో చేరారు. అంతటి గొప్ప త్యాగానికి మన భారత జవాన్లు ఒకవైపు ప్రాణాలను అర్పిస్తుంటే జవానుల భూములను కొందరు అడ్డు తగులుతున్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా మాజీ జవాన్ల కోసం దేవరకొండ స్థల దాత సముద్రాల కృష్ణయ్య ఒక మంచి ఉద్దేశంతో దేశం కోసం పోరాడే జవానుల సేవల ను గుర్తించి తనవంతుగా దేవరకొండలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న తనకున్న స్థలంలో 40 మంది కుటుంబాలకు అప్పట్లో అందించారు కానీ ఇప్పటివరకు కొంతమంది వారిదే భూమి అంటూ ఇబ్బంది పెడుతున్నారని సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్న న్యాయం జరగడంలేదని స్థానిక ఐబి వద్ద నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఆర్డీఓ చరవాణి ద్వారా మాజీ సైనికులతో మాట్లాడి అతి త్వరగా మీ సమస్యను తీరుస్తానని మాట ఇవ్వడం జరిగింది.మాజీ సైనికుల భూమిని కాపాడి వారికి చెందిన భూమిని చట్టపరంగా అందించాలని అధికారులను వేడుకున్నారు. దేవరకొండ పట్టణ మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ అధికారులు రాజకీయ నాయకుల పైన దృష్టి పెట్టండి

## అవినీతి నిరోధక శాఖ అధికారులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ విజ్ఞప్తి

మిర్యాలగూడ/ఆగస్ట్ 6/నీలగిరి వార్త



అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ మధ్యన మెరుపు దాడులు చేస్తూ ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచాలు తీసుకుంటే వారిని పట్టుకుని వారిపై కేసులు నమోదు చేస్తున్నారనీ ఇది చాలా సంతోషించదగిన పరిణామమని. అలాగే రాజకీయ నాయకుల పైన కూడా ఒక కన్నేసి ఉంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఏసీబీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న లంచాలు తీసుకునే అవినీతిపరులని అందులోనా బడుగు బలహీన వర్గాలను పట్టుకుంటున్నారని, లక్షలకు లక్షల రూపాయలు లంచాలు తినే రాజకీయ నాయకుల పైన కూడా దృష్టి పెడితే వాళ్ల బండారం కూడా బయట పడుతుందన్నారు

# పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో పేదోడు పేదోడిగానే ఉన్నాడు

- జగదీష్ రెడ్డి డబ్బుతో గెలిచాడు తప్ప ప్రజా నాయకుడు కాదు.
- వందల మంది ప్రాణాలు బలి తీసుకొని లక్షల కోట్లు దోచుకున్నరు.
- ఎస్సారెస్పీ నీళ్ళు తెచ్చిన ఘనత ముమ్మాటికి రాంరెడ్డి దామోదర్ రెడ్డిదే.
- ప్రభుత్వ కార్యక్రమాల్లో సభ్యతగా ఉంటే మంచిది లేకుంటే కార్యకర్తలు ఊరుకోరు.
- ఊకదంపుడు ఉపన్యాసాలు మాట్లాడటానికి ఇది రాజకీయ వేదిక కాదు
- ప్రభుత్వ కార్యక్రమం అన్నసోయి కూడా లేకుండా 10 సంవత్సరాలు మంత్రిగా చేసిన ఆయనకు ఇంకా ఎక్కడ ఏం మాట్లాడాలో తెలియడం లేదు
- ప్రభుత్వ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో పేదోడు పేదోడుగానే ఉన్నాడు తప్ప వారు మాత్రం లక్షల కోట్లు పంచుకున్నారని ప్రజలకు చేసిందేమి లేదని వారి గొప్పలు చెప్పుకునేందుకు ఇది రాజకీయ వేదిక కాదని ప్రభుత్వ కార్యక్రమంలో సభ్యతగా నడుచుకోవాలని లేకుంటే కార్యకర్తల అగ్రహానికి గురి కాక తప్పదని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొనగా శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన ప్రసంగంపై తీవ్రంగా మండి పడ్డారు.. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అనవసర వ్యాఖ్యలు చేసి గందరగోళానికి తెర లేపారని ఇది సరి కాదన్నారు. కేవలం డబ్బుతోనే అయన ఎమ్మెల్యేగా గెలిచారని ఆరు నెలలు తిరగకుండానే ఎంపీ అభ్యర్థికి 76వేల మేజార్టీ రావడమే అందుకు నిదర్శనమన్నారు. అత్మకూర్ ఎస్ మండలంలో ఇప్పటి వరకు 700ల మందికి ఇండ్లు ఇచ్చామని రాని వారికి కూడా త్వరలోనే ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. దేశంలో స్వాతంత్ర్యం రావడానికి కాంగ్రెస్ దే ముఖ్య పాత్ర అని ప్రాంతీయ పార్టీలు పుట్టి రాష్ట్రాన్ని దోచుకున్నాయి తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కేసీఆర్ చేసిందని జగదీష్ రెడ్డి చెబుతుండని కే సీ ఆర్ కు రాజకీయ బిక్ష పెట్టేంది కాంగ్రెస్ అన్నారు. గతంలో సూర్యాపేట నియోజకవర్గంలో 1800ల ఇండ్లకు అలాట్మెంట్ ఇచ్చి 800లు మాత్రమే ఇచ్చారని అవి కూడా బీఆర్ఎస్ వారే పంచుకున్నారని అన్నారు. నేటికి ఒక్కళ్ళు కూడా ఇండ్లలోకి పోలేదని ఇండ్లన్నీ రిపేర్లు అయి అధ్యాన్యంగా ఉన్నాయని, ప్రభుత్వంలో దసరా వరకు సగం మందిని ఇండ్లలోకి చేర్చేలా రాంరెడ్డి దామోదర్ రెడ్డి, సర్వోత్తం రెడ్డి సహకారంతో మంత్రి ఉత్తమకుమార్రెడ్డి, ఎంపీ రఘు వీర్ రెడ్డి లు దృఢ సంకల్పంతో ఉన్నారని లబ్ధిదారులను దసరా వరకు ఇండ్లలోకి చేర్చుతామన్నారు. పదేళ్ళు పేదలకు దొడ్డు బియ్యం ఇస్తే కాంగ్రెస్ వచ్చి సన్నబియ్యం ఇస్తుందని ఆ విషయాలు చెప్పకుండా ఇష్టాను సారంగా తమ గొప్పలు చెప్పుకోవడం ఏమిటని ప్రశ్నించారు. నీ హయాంలో ఏ విలేకరికి గజం జాగా ఇవ్వలేదని లక్షల కోట్ల అవినీతి చేసి మీరు మీరే పంచుకున్నారని అన్నారు. పదేళ్ళలో ప్రజలకు ఏం చేశారో చెప్పాలి తప్ప ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడితే ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తు ఊరుకోరని అందుకే కార్యకర్తలు ఆగ్రహం తెచ్చుకొని ఆయనకు బుద్ధి చెప్పే ప్రయత్నం చేశారన్నారు.. మరోసారి ఇలాంటి అవాకులు చెవాకులు పేలితే మరోసారి నియోజకవర్గంలో తిరగ నివ్వమన్నారు.. గత 20యేళ్ళ క్రితం నుంచి చూసుకుంటే మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేసిన అభివృద్దే కనిపిస్తుందని రాష్ట్రంలో బియ్యం, వడ్లు, ఇసుక బుక్కింది వారేనని ప్రతి మాపియా వెనుక ఉన్నది బీఆర్ఎస్ నాయకులే అన్నారు.



## తెలంగాణరాష్ట్రసాధనకోసం అంకితభావంతో పని చేసిన మహనీయుడు"ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు"

### - ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 06**

మునగాల: మండలకేంద్రంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన తొలి మలిదశ ఉద్యమంలో క్రియాశీలక భూమిక పోషించి తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచిన మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్, అని కొనియాడారు,ఈకార్యక్రమంలో అంకంటి అప్పయ్య రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎంబి దేవదానం, రిటైర్డ్ ఎంఈఓ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని పూలమాలేసి ఘనంగా నివాళు లర్పించారు.



## ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య జయశంకర్ పటానికి అధ్యక్షుడు ఎన్విటి ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ సభ్యులతో కలిసి జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి మాట్లాడుతూ, తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని కొనియాడారు. "ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అంకితం చేశారు. ఆయన ఆశయాలను మనం ముందుకు తీసుకుపోవాలి. యువత క్రీడలతో పాటు విద్యలోనూ రాణించి తెలంగాణ కీర్తిని దశదిశలా చాటాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, జయప్రకాష్, జక్కుల శ్రీనయ్య, ప్రభాకర్, రాక్ స్టార్ రమేష్, ఖాజా, సాయి, జమీర్, రాజకుమార్, రమేష్ చారి,భాను చందర్, లతీఫ్, శ్రవణ్,పవన్,బన్నీ క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

### - ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**దేవరకొండ నీలగిరి వార్త**

ఏఐటీయూసీ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై దేవరకొండ ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఆర్డీవో ఏవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, నూనె రామస్వామి మాట్లాడుతూ వంట బకాయి బిల్లులు జీతాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ హామీలో భాగంగా 10,000 రూపాయల వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని కోడిగుడ్లను, వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని యూనిఫారం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రతి విద్యార్థికి తరగతితో సంబంధం లేకుండా రోజుకు 25 రూపాయలు చెల్లించాలని నెల నెల పెండింగ్లో బిల్లు లేకుండా జీతాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అధికారుల రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకట రాములు మండల కార్యదర్శి అలముని మల్లయ్య మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల కార్యదర్శి నోముల ధనలక్ష్మి సిలువేరు నారయ్య అజీబేగం వెంకటయ్య వెంకటమ్మ సాయిలు శోభారాణి మౌనిక బుజ్జమ్మ అలివేలు తదితరులు పాల్గొన్నారు.




## కలకోవగ్రామంలోఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### - డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు

### - ఏఎన్ఎం నాగమణి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 06**

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా, పుట్టిన ప్రతి చిన్నారికి తల్లిపాలు అత్యంత ముఖ్యమని డబ్బా పాలకు బదులు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని ఏఎన్ఎం నాగమణి సూచించారు, బుధవారం జరిగిన తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో ఉన్న పోషకాలు శిశువులను ఆరోగ్యంగా దృఢంగా పెంచుతాయని తెలిపారు.పుట్టిన గంట లోపల ప్రారంభించి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అలాగే రెండు సంవత్సరాల వయసువరకు క్రమంతప్పకుండా తల్లిపాలను అందించడం అత్యవసరమని వివరించారు. తల్లిపాల వల్ల చిన్నారులు ఆరోగ్య సమస్యల నుండి దూరంగా ఉంటారని శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని పేర్కొన్నారు.అలాగే అంగన్వాడీ కేంద్రాలద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పాలు గుడ్లు పౌష్టికాహారం అందిస్తామని ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సూచించారు, ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,బుర్రిశైలజ,ఆయా,ఆశావర్కర్లు దొంతగాని నాగమణి, కందుకూరి మరియమ్మ, చిన్నారులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.




## గర్భిణిగా ఉన్నప్పుడు నుంచే సరైన పోషకాహారం తీసుకోవాలి

### - సూపర్వైజర్ పరిమి రజిని

**వేములపల్లి/ ఆగస్టు 6/ నీలగిరి వార్త**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం వేములపల్లి 3 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పరిమి రజిని మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పుడు నుంచే సరైన పోషకాహారం తీసుకోవాలని , బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని తల్లిపాల లో కొలెస్ట్రామ్ ఉంటుందని బిడ్డకు తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలలో అన్ని రకాల విటమిన్స్ పోషకవిలువలు ఉంటాయని తప్పనిసరిగా బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏడవ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్ని టీకాలు వేయించాలని తల్లులకు తెలియజేసినారు తదుపరి గృహ సందర్శన చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజని, అంగన్వాడీ టీచర్స్ రజిత, శశికళ, ఏఎన్ఎం శైలజ ,కవిత ఆశా వర్కర్స్, ఆయా వినోద, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.




## ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

**దేవరకొండ నీలగిరి వార్త**

అక్రమంగా ఇసుక తరలించిన తరలించినట్లయితే ఎంతటి వారైనా చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని దేవరకొండ సిఐ పి. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం తాటి కోల్ గ్రామం వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న గ్రామానికి చెందిన జూలూరు అనిల్ ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పి. వెంకటరెడ్డి తెలిపారు.



## ఘనంగా సీనియర్ జర్నలిస్టు తల్లాడ చందన్ జన్మదిన వేడుకలు

### మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ చేస్తూ జన్మదిన వేడుకలు జరుపుకున్న వాసవి క్లబ్ సభ్యులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జే న్యూస్ ఎడిటర్ సీనియర్ జర్నలిస్ట్ తల్లాడ చందన్ జన్మదిన వేడుకలను మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ చేస్తూ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ... ఈ సందర్భంగా బోటింగ్ చేస్తూ తల్లాడ చందన్ ఫ్రూట్ కటింగ్ చేశారు.... వాసవి క్లబ్ సభ్యులు ఆయన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐఇసి సభ్యులు సింగిరికొండ రవీందర్, తోట శ్యాంప్రసాద్,క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరినాథ్, ఆర్ సి మిరియాల సుధాకర్, జెడ్ సి చల్లా లక్ష్మయ్య, ఇంకా ఐపీసీలు కలకోట లక్ష్మయ్య ,రాచకొండ శ్రీనివాస్, పబ్బతి వేణుమాధవ్, మీలా వంశీ, మంచాల శ్రీనివాస్ గుప్తా, మిట్టపల్లి రమేష్,వంగవేటి రమేష్,తల్లాడ సోమయ్య, గుండా శ్రీధర్, గుడుగుంట్ల విద్యాసాగర్, యామా సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, శ్రీరంగం రాము, కొండ్లె కృష్ణయ్య, తప్సి అనిల్, ఓరుగంటి సంతోష్,ఓరుగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## వన మహోత్సవాల్లో భాగంగ శ్రీ భద్రకాళి దేవాలయంలో ఆవరణలో 50 రకాల పూల మొక్కలు నాటిన ధర్మకర్తల మండలి సభ్యులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహొూత్సవం కార్యక్రమంలో భాగంగా శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశముల మేరకు దేవాలయ ప్రాంగణంలో 50 రకాల పూలు మరియు పండ్ల మొక్కలు నాటుట జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా? బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీ తానుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, బింగ్ సతీష్, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, దేవాదాలయ కార్యనిర్వహణాధికారీ సహాయ కమీషనర్ రామల సునీత, భద్రకాళి శేషు అయ్యగారు, పర్యవేక్షకులు శ్రీ విజయకుమార్, కృష్ణ, శ్యామ సుందర్ తదితరులు పాల్గొన్నారు.



## నెక్కొండ, పర్వతగిరి తహసీల్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### రేపటి లోగా భారతి దరఖాస్తు లు పరిష్కరించాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భూ భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం నెక్కొండ, పర్వతగిరి మండల తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి, భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. భూభారతి దరఖాస్తులు పరిశీలించుటకు గడువు ఆగస్టు 15 గా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు భూభారతి సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం అటెండెన్స్ పరిశీలించి కార్యాలయంలో పర్సనల్ రిజిస్టర్స్ మూమెంట్ రిజిస్టర్ నిర్వహించాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ తాసిల్దార్లకు సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలు వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారా నీళ్లు, వరంగల్ నర్సంపేట్ డి ఎ వో లు, ఫణి కుమార్, డిటిడిఓ సౌజన్య, నెక్కొండ తహసిల్దార్ రాజకుమార్, పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి తదితరులు వారి వెంట ఉన్నారు.



## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) కార్యకలాపాలపై లోక్ సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం లోక్‌సభలో సింగరేణి కంపెనీ (%ాజజూ%)పై కీలక ప్రశ్నలు అడిగారు. వరంగల్ ప్రాంతానికి సింగరేణి ఇచ్చిన ఉద్యోగాలు, ఎస్సీ అభ్యర్థుల నియామకాలు, మరియు భవిష్యత్తులో సింగరేణి విస్తరణ గురించి వివరాలు తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు.



ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అందులో భాగంగా 2020 నుండి 2025 వరకు వరంగల్‌లో 1,136 స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ సింగరేణి కారణంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలన్నారు. సింగరేణి ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత ఉండాలని స్పష్టం చేసారు. అలాగే, వరంగల్‌లో సింగరేణి విస్తరణ జరిగితే యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని, జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. సింగరేణి కంపెనీ విస్తరణకు వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

# బాలల సంరక్షణ కొరకు సమన్వయంతో పని చేయాలి

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డిసిపి అడ్మిన్ ఎన్ రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ కమిషనర్ అఫ్ పోలీస్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ సార్ ఆదేశానుసారం జులై 1 2025 నుండి జులై 31.2025 వరకు జరిగిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత పై సమీక్ష మరియు కార్యచరణ అంశంపై సుబేదారిలోని అసంత భవన్ నందు యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ %జీ%. శ్యాంసుందర్ అధ్యక్షతన %ఖీవీవీ% సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా హాజరైన వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల నుండి వచ్చిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్ మరియు ఇతర ప్రతినిధులతో ముఖ్య అతిధి ఎన్ రవి అడిషనల్ డి సి పి మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది పిల్లల్ని సంరక్షించడం జరిగిందని అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి ఎటువంటి పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని పూర్తిగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా వివిధ శాఖల అధికారులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగస్వాములైన టీం సభ్యులందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, అసిస్టెంట్ కమిషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ వినోద,యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వరంగల్ చైర్ పర్సన్ వసుధ, జనగామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ఉప్పలయ్య, హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, బాలల సంరక్షణ విభాగం అధికారులు ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు చాణిక్య, రజిత, రాజకుమారి తదితరులతో పాటు సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్ బత్తుల కర్ణ తదితరులు పాల్గొన్నారు. అందరికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.



## కనిమొళిని కలిసిన మంత్రి సీతక్క,నగర మేయర్ గుండు సుధారాణి

### - ఇరు రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాల అమలు పురోగతి పై చర్చ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డి ఏం కే కు చెందిన లోక్ సభ సభ్యురాలు కనిమొళిని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క, గ్రేటర్ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఢిల్లీలో మర్యాద పూర్వకం గా కలిశారు. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ఇరువురు నేతలు పంచుకున్నారు. ఈ సందర్భం గా కనిమొళి సీతక్క ను తమిళనాడు రావాలని ఆహ్వానించారు. ఇట్టి ఆహ్వానం పట్ల సీతక్క ఏం పి కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## పాలిటెక్నిక్ ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

### - టిఆర్ఎస్ కళాశాల ప్రిన్సిపల్ డా. కిరణ్

ఖమ్మం నీలగిరి వార్త ఆగస్టు 7:

ధరిపల్లి అనంతరాములు పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాల యందు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ (డిసిఎస్ఇ), సివిల్ (డిసిఐవిఐఎల్), ఎలక్ట్రికల్ %ః% ఎలక్ట్రానిక్స్ ( డి ఈ ఈ ఈ), మైనింగ్( డి ఎం ఐ ఎన్ ఐ ఎన్ జి), ఇంజనీరింగ్ బ్రాంచ్ లు కలవని ఆసక్తి కలిగిన పదవ తరగతి పాసైన విద్యార్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 10 వరకు కళాశాల యందు సమర్పించాలని కోరారు. ఆగస్టు 11న అడ్మిషన్ల ప్రక్రియ కొన సాగుతుందని తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ సదుపాయం ఎన్సిసి లో అవకాశం కలదుని పేర్కొన్నారు. సందేహాల నివృత్తి కోసం 9642096424 , 8886829498 సంప్రదించ వలసినదిగా తెలియజేశారు. అడ్మిషన్లకై నేరుగా సంప్రదించాలని తెలిపారు: https://admissions.dare.ac.in/ టోల్ ఫ్రీ నెం: 91-8886829498.



## ఐనవోలు మండలంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం

### పాల్గొన్న వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండల కేంద్రంలో 170వ బూత్ అధ్యక్షులు పులి సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా "ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు" పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొనడం జరిగింది.స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని మోసాన్ని నరేంద్ర మోదీ గారి పథకాల గొప్పతనాన్ని నిబద్ధత గల సైనికులుగా పనిచేసే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఈ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరింత బలంగా నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాసు ప్రణయ్, మండల ప్రభారి కనుకుంట్ల రంజిత్ కుమార్, జిల్లా బిజెపి నాయకులు గుండెకారి కోటేశ్వర్, బొల్లెపల్లి మహేష్ గౌడ్, సూదుల రవీందర్ రెడ్డి కోట నరసయ్య గౌడ్ నరిగె రాజేష్ తీగల రాజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన గ్రంథాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించిన

### - స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మా రవి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం 32 వ డివిజన్ లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్ సహకారంతో గ్రంథాలయం నూతన భవన స్లాబ్ వేస్తున్న పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పల్లం పద్మా రవి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో చదువుకున్న యువతీ యువకులకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ భవనాన్ని మరింతగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ ఈ సంతోష్ డి ఈరవి కిరణ్ ఏఈ సుకృత వర్కిఇన్స్పెక్టర్ సుధాకర్ మేస్త్రి శీను తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ జాగరుకతా అవగాహన సదస్సు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండలం అనంతసాగర్ లో గల సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్, తెలంగాణా సైబర్ సెక్యూరిటీ బ్యూరో, వరంగల్ ఆధ్వర్యంలో సైబర్ జాగరుకతా దినోత్సవం అవగాహన సదస్సులో సైబర్ క్రైం డిఎస్పి గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైబర్ నేరాలు ఆన్లైన్ భద్రత గురించి అవగాహన కల్పించి సైబర్ నేరాలైనటువంటి డిజిటల్ అరెస్ట్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ మరియు సైబర్ క్రైమ్ సోషల్ మీడియాలో జరగకుండా వాటి అవగాహన పెంపొందించే విధంగా పోటీలు నిర్వహించడం జరిగింది క్విజ్, నాటకం, షార్ట్ వీడియో మరియు రిలీజ్ పోస్టర్ మొదలగు పోటీలలో సైబర్ నేరాలు ఆన్లైన్ భద్రత అనే అంశంపై పోటీలు నిర్వహించడం జరిగింది. ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థినిలకు బహుమతులు, ప్రశంసా పత్రాలతో ప్రోత్సహించారు. అంతేకాకుండా డిజిటల్ అరెస్ట్ నకిలీ పెట్టుబడుల పేరిట మోసాలు, ఆన్లైన్ నకిలీ కరెంట్ బిల్ మోసాలు, లోన్ యాప్స్, సైబర్ కాల్స్, ఏపీకే ఫైల్స్ , సోషల్ మీడియా నందు ప్రకటనలకు సంబంధించి క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డ్ వివరాలతో డబ్బులు ఖాళీ చేస్తున్న విషయమై, ఫోటోలు మార్ఫేసి కొరియర్ సంస్థ నుండి ఫోన్ కాల్స్ మొదలగు అంశాలలో జరిగే మోసాల విధానం గురించి మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సైబర్ క్రైం బారిన పడితే రిపోర్టు చేసే విధానం గురించి సైబర్ క్రైమ్ సిబ్బంది వారు విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సంబంధించి 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి రిపోర్ట్ చేయాలి లేదా



www.cybercrime.gov.in అను వెబ్సైట్ నందు రిపోర్ట్ చేయాలని, ప్రతి స్టేషన్ నందు ప్రత్యేకంగా సైబర్ వారియర్స్ ను ఎంపిక చేసి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ డిఎస్పి కలకోట గిరి కుమార్ ఇన్స్పెక్టర్ యాసీన్ , ఎస్సైలు చరణ్ అండ్ శివ గార్లు మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బల్దియాలో ఆచార్య కొత్త పెల్లి జయశంకర్ జయంతి వేడుకలు

## జయశంకర్ చిత్రపటానికి పూలమాల సమర్పించిన కమిషనర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్త పెల్లి జయశంకర్ 92 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా ఇన్చార్జి ఎస్ ఈ,సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఏ ఓ శివ లింగం జే ఏ ఓ సరిత సూపరిండెంట్ బాకం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగుచేసే కౌలు రైతులకు పంట రుణాలు ఏవి

## - ఏ.పి. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తవుతున్నా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో జాప్యం, పంట రుణాలు అందించే విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాత సుఖీభవ పథకం వర్తింప చేయకుండా అక్టోబర్ కు వాయిదా వేయటాన్ని పరిశీలిస్తే కౌలు రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం స్థానిక విలేకరులతో కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ పంట రుణం తీసుకున్న వారికే పంటల బీమా పథకం అని, లేకపోతే ప్రైవేట్ గా పంటల బీమా పథకంలో చేరాలని చెప్పడం చాలా దారుణమన్నారు. కౌలు రైతులు పంట రుణాలు పొందాలంటే భూ యజమాని బ్యాంకులో ఎటువంటి బకాయిలు ఉండరాదని లేదా ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంట రుణాలు తీసుకోకూడదని, కౌలురైతు కూడా బ్యాంకులో ఎటువంటి బకాయిలు ఉండకూడదని, కౌలుగుర్తింపు కార్డుతో పాటు ఇ-పంటలో నమోదు కావాలని అనేక అలవి గాని నిబంధనలు పెట్టి పంట రుణాలు ఇవ్వకుండా అన్నదాతలను గెంటివేస్తున్నారన్నారు. పంటల పెట్టుబడి కోసం దిక్కులేని పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారస్తులపై ఆధార పడేటట్టు పాలకులు చేస్తున్నారని తెలియజేశారు. సాగు చేయని వారికి ప్రతి ఏడాది లక్షల కోట్ల రూపాయల పంట రుణాలు ఇస్తున్నారని, వాస్తవంగా పంటలు పండించే కౌలురైతులకు మొండి చెయ్యి చూపిస్తున్నా రని తెలిపారు. వ్యవసాయ రంగంలో కౌలు రైతులకు పంట రుణాలు, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీలు, పంటలు అమ్ముకునే వెసులు బాటు, సాగు సాయం లాంటి పథకాలు అందటం లేదని, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులపై ఆధారపడే పంటలు పండిస్తున్నారని తెలియజేశారు. ప్రతి ఏడాది కౌలురేట్లుతో పాటు సాగు ఖర్చులు పెరిగి ప్రభుత్వ మద్దతు దక్కకపోగా ఆదాయాలు పడిపోయి అప్పులు పాల్కె ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితికి రైతాంగం నెట్టవేయబడుతున్నారని అన్నా రు. “ఆంధ్రప్రదేశ్ పంట సాగు దారుల హక్కుల చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం, గుర్తింపు కార్డు అంటే సిసిఆర్సి (క్రాప్ కల్టివేషన్ రైట్స్‌కార్డ్స్)లు పొందిన కౌలురైతులకు రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం లేదా వ్యవసాయ సహకార సంఘం లేదా షెడ్యూల్డ్ బ్యాంకు లేదా ఏదైనా ఇతర ఆర్థిక సంస్థ నుండి కౌలు ఒప్పందం ప్రకారం భూమిపై పంట రుణం పొందేందుకు మరియు పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టాలు లేదా ప్రభుత్వం రైతులకు అందించే ఏవైనా ఇతర ప్రయోజనాలు లేదా సౌకర్యాలను పొందేందుకు అర్హులని నిబంధనలలో పొందు పర్చారన్నారు. “రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా” ఆదేశాల ప్రకారం రూ.1.60 లక్షల నుంచి రూ.2.00 లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండానే పంటలు ఆధారంగా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని నిర్ణయించారని తెలిపారు . రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్ని ఆదేశాలు ఇచ్చినప్పటికీ బ్యాంకులు స్టాండర్డ్




ఆపరేటింగ్ ప్రొసీజర్ ఏర్పాటు చేసుకొని కౌలు రైతులను బ్యాంకు మెట్లు ఎక్క నియ్యకుండా తిరస్కరిస్తున్నారని తెలియజేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌లోని నిబంధనలు పరిశీలిస్తే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు ప్రకారం కౌలురైతు సాగు చేస్తున్న భూమి యెక్క సర్వే నెంబర్, వెబ్ ల్యాండ్ పోర్టల్ నమోద్కై ఉండాలని, విస్తీర్ణం, భూమి పట్టదారు పాస్ పుస్తకం, ఖాతా నెంబరు, తదిత వివరాలు అడుగుతున్నారన్నారు. కౌలు గుర్తింపు కార్డు పొందడంతో పాటు ఇ- పంటలో నమోదు కావాలని చెబుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ కాలంలో ఏ ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోవడానికి వీలు లేదని చెబుతారు కానీ, రుణాలు జారీ చేసే విషయంలో మీనమేషాలు లెక్కేస్తూ పరోక్షంగా సాగు చేయని భూ యాజ మానులకు తోడ్పడుతున్నారని తెలిపారు. కూటమి సర్కారుకు కౌలురైతులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి ఉంటే వాస్తవ సాగుదారులైన కౌలురైతులందరికీ సులభంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని, గుర్తింపు కార్డులు పొందిన వారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధన ప్రకారం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను దృష్టిలో పెట్టుకొని పంటల హామీపై రెండు లక్షల వరకు పంట రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. మిగిలి న దానికి సంబంధించి సాగు చేస్తున్న భూమి యొక్క దామాషాను బట్టి పంట రుణాలు జారీ చేయాలి. గుర్తింపు కార్డులు రానివారికి జాయింట్ లయబులిటి గ్రూపులు ఏర్పాటు చేసి పంట రుణాలు అందించాలన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసిన

## - మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ , జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కులోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో, ప్రొఫెసర్ గా ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ తహశీల్దార్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ కుటుంబ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# కోనాం లో ఆదివాసి దినోత్సవ వేడుకలు

## - డీఈఓ అప్పారావు నాయుడు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని కోనాం పంచాయతీ కేంద్రంలో ఈ నెల 8న ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు గాను స్థల పరిశీలనకు రావడం జరిగిందన్నారు. కోనాం సలాసానికి వెళ్లే దారిలో స్థలాన్ని గుర్తించి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లను చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేడుకల నిర్వహించేందుకు గాను ఏర్పాట్లు గురువారం నుండి జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ స్థల పరిశీలనలో ఏపీసి జయ ప్రకాష్, చీడికాడ ఎంపీడీవో వి హేమ సుందర రావు, చీడికాడ మండల విద్యాశాఖ అధికారి కే బొంజు బాబు, చోడవరం మండల విద్యాశాఖ అధికారి సింహాచలం, మండల విద్యాశాఖ అధికారిణి, జిల్లా అధికారులు గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# వోపా ఆధ్వర్యంలో జయశంకర్ కు నివాళులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) బాధ్యులు డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దివంగత జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని జయశంకర్ స్మృతి వనంలోని ఆయన విగ్రహానికి వరంగల్ ఉమ్మడి జిల్లా వోపా నాయకులు నివాళులు అర్పించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జయశంకర్ కీలక పాత్ర పోషించారని, ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. తెలంగాణ ప్రజల అస్తిత్వం కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని, వారి ఆశయ సాధనాల కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వోపా నాయకులు సంగోజు మోహన్,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,మహేశ్వరం భిక్షపతి,ఆకోజు సురేందర్ రావు, కలకొండ రాజేంద్రప్రసాద్, కొక్కొండ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలు పిల్లలకు శ్రీరామరక్ష సర్పంచ్ త్రినాథ్

**మంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచుంగిపుట్టు మండలంలో లక్ష్మీపురం గ్రామ పంచాయతీ లో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల సందర్భంగా లక్ష్మీపురం పంచాయతీ గ్రామ సర్పంచ్ కోర్ర త్రినాథ్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతనువివరిస్తూ గర్భవతులు బాలింతలు ఎవరైనా ఆల్కహాల్ లాంటివి మత్తు పదార్థాలు తీసుకోకూడదని, అటువంటి పదార్థాలు తీసుకున్నట్లయితే కడుపులోనే బిడ్డకు ప్రమాదకరమని తెలియజేశారు. తల్లిపాలు బిడ్డకు పట్టనట్లయితే తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందనిఅలాగే తల్లి పడుకొని బిడ్డకు పాలు పెట్టకూడదన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే లాభాలు, బిడ్డకు పాలు పట్టకపోవడం వల్ల తల్లికి కలిగే నష్టాలు తెలియజేశారు. డబ్బుతో కొనలేని పదార్థము అని తెలియచెప్పారు. పిహెచ్ సి ఏ ఎన్ ఎం గర్భవతులను బాలింతలను ఉద్దేశించి హోమ్ డెలివరీ కాకుండా హాస్పిటల్ డెలివరీ అవ్వాలని బిడ్డలకు బర్త్ సర్టిఫికెట్ కూడా లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు గ్రామ లబ్ధిదారులు హాజరయ్యారు.




# రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి

**రంపచోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

రంపచోడవరంలో “పిల్లల పెంపక సంరక్షణ కోసం కుటుంబము, సంఘానికి సాధికారత చేకూర్చుట “ అనే అంశంపై ఎం ఎల్ హెచ్ పి లకు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కు సిడిపిఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల పెంపకం పై తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ డేవిడ్ పాల్గొని ఎల్ హెచ్ పి లకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డిసౌజ ,ఫిజియోథెరపిస్టు జ్యోతి, మేనేజర్ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.



# బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో మహిళకు తీవ్ర గాయాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో సడన్ బ్రేక్ వేయడంతో ఓ మహిళకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఈ సంఘటన జరిగి రెండు రోజులైనా డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లని ఆర్టీసీ ఇన్స్పెక్టర్. కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏపీ 25 జెడ్ 0018 నెంబర్ గల బస్సు మెదక్ నుండి కామారెడ్డి డిపోకు వస్తుండగా కొండాపూర్ గ్రామానికి చెందిన సాకలి విజయ కొండాపూర్ గ్రామం నుండి చిన్న మల్లారెడ్డి గ్రామానికి వెళ్తుంది, బస్సు ఎక్కి టికెట్ కూడా తీసుకుంది. డ్రైవర్ నిర్లక్ష్యంతో సడన్ బ్రేక్ వేయడంతో కండక్టర్ సీటు వెనకాల నిలబడ్డ విజయ ఒకేసారి బస్సు మెట్లపై పడి తీవ్ర గాయాలు కావడం జరిగిందని, బస్సులో ఉన్న వారి గ్రామస్తులు బస్ క్రింద పడకుండా చూడడం జరిగిందని, వారి గ్రామస్తులు తనకు తెలపడంతో వచ్చి అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్కు తీసుకురావడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేట్ హాస్పిటల్కు తీసుక వెళ్లాలని చెప్పడంతో, అఖిల హాస్పిటల్కు తీసుకురడం జరిగిందని విజయ కొడుకు సూరజ్ తెలిపారు. ఇట్టి విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి నిన్న చెప్పుదామని వెళ్తుంటే వెళ్లనీయకుండా అడ్డుకున్నారని, ఇంత ఘోరమైన పరిస్థితి ఎవరికి కూడా రావద్దని నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన డ్రైవర్ కండక్టర్ పైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నాను అన్నారు.



# వేములవాడలో ఘనంగా కళాతపస్వి యెల్ల పోశెట్టి 60వ జన్మదిన వేడుకలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం కు చెందిన ప్రముఖ కళాతపస్వి ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ నృత్య కళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి 60వ జన్మదిన వేడుకలు బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్య కళానికేతన్ సేవా సంస్థ, జిల్లా సంస్కృతిక కళాసంస్థల సమాఖ్య, వెన్నమల్ల కళా బృందం శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం తదితర సంస్థలు కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించాయి. రాజన్న స్వామివారి దర్శనం ద్వారా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో యెల్ల పోశెట్టి రాజన్నకు కోడె మొక్కు చెల్లించి, ఆశీస్సులు పొందారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని డీపీఆర్ఓ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి వంగల శ్రీధర్ యెల్ల పోశెట్టిని సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కళాకారుల ప్రధాన కార్యాలయం శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం కార్యాలయాల్లోనూ యెల్ల పోశెట్టికి ఘనసన్మానం జరిపి, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా "మై వేములవాడ" చారిటబుల్ ట్రస్ట్, "సాయి రూప" సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కళాకారులందరికి భోజన సదుపాయం కల్పించబడింది. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా కళాకారులు, వ్యాపారులు కుటుంబ సభ్యుల మధ్య యెల్ల పోశెట్టి కేక్ కట్ చేస్తూ తన 60వ జన్మదినాన్ని జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కళాకారులు నృత్యాలు, పాటలతో ప్రేక్షకులను అలరించారు ఈ వేడుకలలో బీజేపీ చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజేందర్ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం సీనియర్ నాయకులు చిలుముల హనుమయ్య చారి బోరుగాయ తిరుపతి తెల్లం మురళి మధు డాక్టర్ జీ నర్సం వనం రాజయ్య బొజ్జ బొడ్డు నారాయణ ఎల్లయ్య పులకం లచ్చయ్య బుర్రి శంకరయ్య పిన్నింటి హనుమన్లు కుశ హరీష్ సత్రం సరిత తదితరులు పాల్గొని





శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల ప్రాణాలు పోతున్న ప్లేట్ లెట్స్ మిషన్ ను ప్రారంభించరా..?

## - రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న బాధితుల కోసం 40 లక్షల రూపాయలతో సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ సపరేషన్ మిషన్ తీసుకురావడం జరిగిందని దానిని ఇప్పటివరకు ఉపయోగించడం లేదని, ఈ సపరేషన్ కు కావలసిన కిట్స్ లేకపోవడంతో ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే డెంగ్యూ వ్యాధి బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 40 లక్షలను వెచ్చించి తీసుకువచ్చిన ఈ మిషన్ వినియోగించాలని ఆలోచన ప్రభుత్వ వైద్యశాల అధికారులకు లేదని ప్రజాధనం దుర్వినియోగం అవడమే కాకుండా పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి దీనిని వినియోగంలోకి తీసుకువచ్చి డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను కాపాడాలని అన్నారు ప్రతి సంవత్సరం కామారెడ్డి జిల్లాలో డెంగ్యూ వ్యాధితో మృతి చెందడం జరుగుతుందని ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యశాలలలో బాధితులు ఉన్నారని అన్నారు. సకాలంలో ప్లేట్ లెట్స్ దొరకక నిజామాబాద్ హైదరాబాద్ కి వెళ్లాల్సిన పరిస్థితులు జిల్లా కేంద్రంలో నెలకొని ఉన్నాయని తెలియజేశారు.





# తెలంగాణ సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి ఆచార్య కొత్తపెల్లి జయశంకర్

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యావంతుడైన ఆయన తెలంగాణ సమాజానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చెలించి అన్ని దశల తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని తన రచనలు, ప్రసంగాల ద్వారా తెలంగాణ సమాజాన్ని తట్టి లేపి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మార్గదర్శక నిలిచారని ఆయన అడుగుజాడల్లో తెలంగాణ సమాజ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టీఎన్జీవో, టీజీవో నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలతో నివాళు లర్పించిన కార్యాలయ సిబ్బంది అధికారులు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ. జయశంకర్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయంగా స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆర్ఐ లు సంతోష్ కుమార్, నవీన్ కుమార్ర్, కృష్ణ, ఎస్సై లు, డిపిఓ సెక్షన్ అధికారులు, ఐటి, డిసిఆర్బి, ఎస్బి విభాగాల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి పట్టణంలోని టి.బి.జీ.కే.ఎస్ కార్యాలయం వేదికగా బుధవారం పట్టణ భారాస నాయకులు టి.బి.జీ.కే.ఎస్ నాయకులు కలిసి కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవీందర్, యూనియన్ నేత మేడిపల్లి సంపత్ లు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జంగిల్ రవీందర్, మేడిపల్లి సంపత్ లు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సార్ ఎంతో కృషి చేశారని సార్ సేవలు మరువలేనివి అని అన్నారు. ప్రవహించే నదులు, పచ్చని హరివిల్లు సాక్షిగా సార్ తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో సార్ చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ రమేష్, మద్ది శంకర్, బడికెల సంపత్, బర్ల సదానందం, భూపెల్లి కనకయ్య, పల్లె నర్సింహులు, బట్టు రాజ్ కుమార్, సురేందర్, అశోక్, జితేందర్ రెడ్డి, సిపల్లి సాగర్, ముస్తఫా, నవీన్ యూనియన్ నాయకులు, యూత్ విద్యార్థి, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్ష జరిమానా



మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష జరిమానా తప్పదు, తస్మాత్ జాగ్రత్త. ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు. తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిపార్సు, రోడ్డు భద్రత నియమ నిబంధనలు పటిద్దాం క్షేమముగా ఇంటికి చేరుకుందాం అని జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, అన్నారు. కామారెడ్డి పట్టణ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పశ్చిమ బెంగాల్ రాష్ట్రం బైద్యాపూర్‌కు చెందిన డెకరేషన్ పనులు చేసే డేకల్ మెతే మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం డోమఖాస్‌కు చెందిన పెయింటింగ్ పనులు చేసే రవీంద్ర చౌహాన్ అనే ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరుపరచగా, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టి. చంద్రశేఖర్ వారిద్దరికి ఒక్కొక్కరికి రెండు రోజుల జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి వాహనదారులకు సూచిస్తూ, మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహనదారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి పోలీసుల ప్రధాన లక్ష్యం" అని ఎస్పి స్పష్టం చేశారు.

# శ్రీ పంచముఖి హనుమాన్ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సంకష్టహర చతుర్థి గణపతి హోమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

స్వస్తిశ్రీ విశ్వాసము నాలిమ సంవత్సర దక్షణాయనం తేదీ 12బ 8బి 2025 మంగళవారం రోజున అంగారక సంకష్టహర చతుర్థి రోజున శ్రీ పంచముఖి హనుమాన్ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గణపతి హోమం కలదు. ఆరోజున ఉదయం 5:30 నిమిషాలకు నుండి స్వస్తి పుణ్యాహవాచనం మరియు గణపతికి పంచామృతాభిషేకం మరియు ఉదయం 9:30 నిమిషాలకు గణపతి హోమం అనంతరం తీర్థ ప్రసాద వితరణ కలదు వస్తు రూపేనా కానీ దన రూపేన కానీ మరియు దేవాలయ అభివృద్ధి కొరకు సహాయ పడగలరు అని ఆలయ కమిటీ చైర్మన్ డైరెక్టర్ లతో సంకష్టహర చతుర్దశి గురించి సందర్భంగా సమావేశం జరపడం అయినది. ఆలయచైర్మన్ ధర్మకర్త మండలి శ్రీవారి భక్తబృందం అర్చకులు, కార్యనిర్వహణాధికారి తదితరులు పాల్గొన్నారు.



# లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులకు మొక్కలు పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు బుధవారం మొక్కలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చేరుపల్లి రాజేష్ మాట్లాడుతూ మొక్కలను నాటాలని స్వచ్ఛమైన గాలి ఆక్సిజన్ అందించే మొక్కలను విరివిరిగా నాటాలని తెలిపారు. మొక్కలు మానవాళికి ఎంతో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే పర్యావరణం ప్లాస్టిక్ పారిశుద్ధంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం చేరిపల్లి రమ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ కామారెడ్డి జిల్లా మూడో మహాసభ సందర్భంగా భారీ ర్యాలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా మూడో మహాసభ సందర్భంగా బుధవారం రోజున ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి భారీగా ర్యాలీగా పోలీస్ స్టేషన్ రోడ్ సుభాష్ రోడ్ మీదుగా మునురుకాపు సంఘం కు చేరడం జరిగింది. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సిపిఐ మూడవ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి . కూనం నేని సాంబశివరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే మరియు సిపిఐ జాతీయ నాయకురాలు పశ్య పద్మ, సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు . కంజర భూమన్న. ఈ మహా సభకు హాజరయ్యారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను పైన నిరంతరం ఉద్యమములు చేయాలని పెరుగుతున్న ధరలను అరికట్టాలని అదేవిధంగా ప్రశ్నించే గొంతులను మావోయిస్టులను అర్బన్ నక్సలైట్లను దేశ పౌరులను చంపే హక్కు ఎవరిచ్చారని ఆయన అన్నారు. నిరుపేదలకు ఉపయోగపడే చట్టాలు లేక అంబానీ ఆదానిలకు ఉపయోగపడు కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వము నరేంద్ర మోడీ ప్రభుత్వం నడుస్తుందని హిందుత్వంతో పేరుతో మైనార్టీలను దాడులు జరుగుతున్నాయని దేశంలో 90% నిరుపేదలు ఉన్న 10 శాతం ధనిక వర్గం కార్పొరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు మూడు పూటలు తినడానికి ఇబ్బంది ఉన్న నిరుపేద ప్రజల కోసం నిరుపేద ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను 11 సంవత్సరాలు దాటుతున్న అవుతున్న ఇప్పటివరకు అమలు చేయలేదని దేశాన్ని దోచుకుని విదేశాలకు పారిపోయిన వారిని ఇప్పటికీ బిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదని మతం పేరుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నడుస్తుందని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు రైతుబంధు పెన్షన్లు రైతు బీమా



రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని పార్టీలకతీతంగా అందరికీ అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. పెరిగిన ధరలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వము తగ్గించాలని సిఫార్సు ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతు చట్టాలను అమలు చేయాలని రైతులకు నాణ్యమైన ఎరువులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ పి బాలరాజ్ దుబాస్ రాములు దేవయ్య ఈశ్వర్ నాగమణి మల్లేష్ రాజమణి గంగాధర్ రాజిరెడ్డి హైదర్ బాలరాజు శివప్రసాద్ ప్రవీణ్ విమల ఎల్ సంపత్ నరేష్ ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు సుమారుగా 300 మంది సిపిఐ కార్యకర్తలు కార్మిక సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

# మిర్యాలగూడలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ/ ఆగస్టు 6 / నీలగిరి వార్త**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించిన మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేతలు..

మిర్యాలగూడ పట్టణం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధన రూపశిల్పి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అర్పించారు.. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కి పలు సూచనలు చేస్తూ ఎప్పటికప్పుడు ఉద్యమ జ్వాలాన్ని నింపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ప్రధాన భూమిక పోషించారని తెలిపారు .. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్ ఎండి షోయబ్ ,పూనాటి లక్ష్మీనారాయణ, దైవ వెంకటేష్ ,గుడిసె దుర్గ ప్రసాద్, చిట్టి పోలు వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జానకి రెడ్డి, సందేశ్ అంజన్ రాజు, తిరందాసు విష్ణు, మాలావత్ రవీందర్ నాయక్, ముని నాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి ,కొత్రపిడత లింగరాజు, పగిడిమర్రి నాగేంద్ర చారి ,గౌతమ్, జిడిఆర్ జానీ ,గౌటే కనకయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, కొంచెం రాజ్ కుమార్, చిన్న నాయక్ ,షేక్ ఫయాజ్ తదితరులు ఉన్నారు



# అధికారుల నిర్లక్ష్యం అక్రమార్కుల పాలిట వరం!!!

**చూసి చూడనట్లు వ్యవరిస్తున్న అధికారులు!?**

**నిబంధనలను పాతర వేస్తున్న అక్రమార్కులు!!?**

**గంపరాయి హోటల్ భవనం పై రక్షణ ఎంతవరకు...?**

**పంచాయతీ పన్ను చెల్లింపు ప్రక్రియ ఏటు వైపు...?**

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అధికారుల నిర్లక్ష్యం పుణ్యమా అని అక్రమాకులకు వరంగా మారింది. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమార్కులు నిబంధనలను పాతర వేస్తూ నిర్మాణాలు చేపట్టి అద్దెలకు ఇస్తూ లక్షల రూపాయలు కాజేస్తూ పంచాయతీ పనులను ఇరగ కొడుతున్న వైనాలు కోకోల్లలుగా కనిపిస్తున్నాయి.పాడేరు జిల్లా కేంద్రం ఏర్పడ్డాక దుకాణ సముదాయాలకు బాగా గిరాకి పెరిగి పోయింది. అలాగే ఇల్లు కూడా అద్దెకు కూడా దొరకని పరిస్థితుల్లో నేడు పాడేరు ఉంది. దానికి తోడు రోడ్డుకు ఇరువైపుల దుకాణాలు తొలగింపు పక్రియ వేగవంతం చేయడంతో రోడ్డు కుఆనుకుని వున్న భవనాలకు గిరాకి పెరిగి ఆకాశానికి రెక్కలు వచ్చినట్లు మార్కెట్లో మంచి గిరాకీ పలుకుతుంది. బండెనుక బండి కట్టి పల్లెకు పోదాం కొడుకా అనట్టు భవనం పై భవనానికి తాత్కాలికంగా షెడ్లు నిర్మించి మరి అద్దెకు ఇచ్చిన పరిస్థితి నేడు పాడేరులో రాజ్యమేలుతోంది. అదెకొవకు చెందిందే గంప రాయి హోటల్ భవనం పై వెలసిన తాత్కాలికంగా షెడ్లు అన్నమాట...? ఇదిలా ఉంటే పంచాయతీ అధికార్లు గంప రాయి హోటల్ కి పన్ను వసూలు ఏవిధంగా చెస్తున్నారన్నది. దేవుడికి ఎరుక..? అంతే కాదు ఈ భవనం ఏపాటిదో....? అంత సెప్టి వుంటుందా...? అనేది కూడా ముఖ్యమే...? ఎందుకంటే వ్యాపారం మాట పక్కన పెడితే ప్రమాదవసత్తు జరగరానిది ఏమైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరు...? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న...? అధికార్లు ఆత్మ పరిశీలన



చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దజ్జగా రోడ్డు పక్కనే పాత భవనం పై షెడ్లు వేస్తుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉదారత చాటుకోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాత భవనం పై సెడ్ల నిర్మాణం వల్ల చెట్లకు రక్షణ ఏమైనా ఉంటుందా అనేది అంతుచికెన్ ప్రశ్నగా మారింది. ఈ అక్రమ నిర్మాణం పై అధికార్లుఎటు వంటి నిర్ణయం తీసుకుంటారో ఉపక్రమిస్తారో వేచి చూడాల్సిందే.

# ఆశ్రమ పాఠశాలలో, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

## ఐటిడిఏ అధికారులకు వినతిపత్రం అందజేసిన ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

గిరిజన ప్రాంతంలో ఉన్నా గిరిజన ఆశ్రమ పాఠశాలలు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్లో చదువుతున్నా విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ,అల్లూరి సీతారామరాజు జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) నాయకులు బుధవారం ఐటిడిఏ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్ మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పరిధిలో ఉన్నా సంక్షేమ హాస్టల్స్ కు సర్వే చేశామన్నారు. ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్ హాస్టల్సలో విద్యార్థులు పడుకోవటానికి కూడా చాలా ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. హాస్టల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నా పురుగుల ఉంటున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కొన్ని ఆశ్రమ పాఠశాలలో పడుకోవటానికి హాస్టల్ రూమ్స్ వేరేగా లేకపోవడం వల్ల తరగతులు నిర్వహిస్తున్నా గదులలోనేపడుకుంటున్నారన్నారు. బాత్ రూమ్స్ లో కూడా చాలా వరకు రన్నింగ్ వాటర్ లేక నిరూపయోగంగా ఉందన్నారు. ఇప్పటికైనా తక్షణమే సంబంధిత అధికారులు ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో క్షుణ్ణంగా పర్యటన, పర్యవేక్షణ చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వి. కృష్ణ, సహాయ కార్యదర్శి తనీష్,పాల్గొన్నారు.



# సీహెచ్సి లో గైనిక్ ,చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్లను నియామకం చేయాలి

**మంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని సి హెచ్ సి లో పర్యవేక్షణకు కు వచ్చిన డి సిహెచ్ఎస్ డాక్టర్ నీలవేణి కి సిపిఎం మండల కార్యదర్శి కొర్రా.త్రినాధ్, సిపిఎం నేత ఎంఎం శ్రీను కలిసి ముంచంగిపుట్టు సి హెచ్ సీలో రోగులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం చేయాలని కోరారు.ప్రతి రోజు ప్రసూతికి పదుల సంఖ్యలో పేసెంట్లు వస్తున్నారని గైనిక్ స్పెషలిస్ట్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు,గుండె సమాధిత పేసెంట్లు వస్తున్నారని దానికి చూసే స్పెషలిస్టులు లేకపోవడంతో పేసెంట్లు ఇబ్బంది పడుతున్నారని,అందుకు తక్షణమే గైనిక్,చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్లను నియామకం చేయాలి,అలాగే ఖాళీగా ఉన్న లాబ్ టెక్నిసియన్,పార్మసీట్ లను,పూర్తి స్థాయిలో నర్సు పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు,దానికి స్పందించిన డిసిహెచ్ఎస్ డాక్టర్ నీలవేణి ఈ విషయం పై అధికారుల దృష్టిలో పేటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు, ఇందులో సూపర్ డెంట్ డాక్టర్ గీతాంజలి, డాక్టర్ సురేశ్,డెంటల్,వివిధ వైద్య సిబ్బంది పాల్గొన్నారు,



# ఇంటింటికి బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను వివరిస్తున్న బిజెపి జిల్లా నాయకులు జల్లా జనార్ధన్ రావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 06**

మునగాల: మండల పరిధిలోని బారాఖాతీగూడెం సాయంత్రం 3 గంటలకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్లా శ్రీలతరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని మునగాల మండలంలోని బరకత్ గూడెంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జల్లజనార్ధన్ రావు, హాజరయ్యారు ఈ కార్యక్రమంమండల పార్టీ అధ్యక్షులు మైలారి శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గ్రామంలోని నాలుగు బూతులలో ప్రతి ఇంటికి వెళ్లి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పథకాలు వివరిస్తూ అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కొనసాగింది ప్రజల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది,ఈకార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు రెడ్డిపల్లి శృతి సైదులు పురుషోత్తం రానా బోత్ శ్రీనివాస్ రెడ్డి, పనస రమేష్, బేతం కపిల్ రెడ్డి, వినోద్, గోవింద చారి, సుధాకర్, ప్రకాష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి వేడుకలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రాజకీయాలను ఒంటిచేత్తో శాసించిన జనయోధుడు దివంగత జక్కంపూడి రామ్మోహన్‌రావు అని పలువురు ఆయన త్యాగాలను గుర్తుచేశారు. దొమ్మేరు గ్రామంలో రాష్ట్ర యువత వింగ్ సెక్రెటరీ కొమ్మన మణిబాబు ఆధ్వర్యంలో దొమ్మేరు గ్రామంలో బుధవారం ఘనంగా మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షులు చెల్లబోయిన వేణుగోపాల్ కృష్ణ, ఆయన కుమారుడు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, కొవ్వూరు నియోజవర్గ వైసిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటేశ్వరరావు ముందుగా జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేద ప్రజలకు బట్టలు,పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ తమలాంటి ఎందరికో రాజకీయపరంగా జక్కంపూడి రామ్మోహన్‌రావు మార్గదర్శకులన్నారు. రాజకీయ వేదికపై ఎందరినో శిష్యులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ఉభయగోదావరి జిల్లా రాజకీయాల్లో జక్కంపూడి రామ్మోహన్‌రావు ఉభయగోదావరి జిల్లాలో అనేక రోడ్లు బ్రిడ్జిలు, కడియం నర్సరీ అభివృద్ధికి మరియు అనేక కార్యక్రమాల అభివృద్ధికి ఆయన కృషి చేశారని తెలిపారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ వైసిపి పార్టీకి కష్ట కాలంలో అండగా ఉన్న కార్యకర్తలకు భవిష్యత్తులో మంచి జరుగుతుందని కూటమి ప్రభుత్వ సంవత్సర కాలంలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని పేద ప్రజలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన రావాలని ఆయన అన్నారు కొవ్వూరు నియోజవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహన్‌రావు మార్గదర్శకత్వంలో ఒక్కో మెట్టు ఎక్కి నేడు ఈ స్థాయిలో ఉన్నామన్నారు. సమస్యల కోసం ఏ ఒక్కరూ అన్నా



అంటూ ఆయన వద్దకు వెళ్తే రాత్రీ పగలూ తేడా లేకుండా రోడ్డెక్కిన ధన్యజీవి జక్కంపూడి రామ్మోహన్‌రావు ప్రజల పక్షాన పోరాడిన యోధుడని జక్కంపూడి ఉభయగోదావరి జిల్లాలో ఒక బ్రాండ్ అని ఉభయగోదావరి జిల్లాలో అనేక అభివృద్ధికార్యక్రమాలు చేశారని అన్నారు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు ఈ సందర్భంగా దొమ్మేరు గ్రామంలో జనసేన పార్టీ నుంచి 8 మంది వైసీపీ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షా వచ్చి నడిపించిన వచ్చిన ముఖ్య అతిథులు అందరూకొమ్మన మణి బాబుని అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో దొమ్మేరు గ్రామ సర్పంచి తానేటి కుమారి, ముదునూరి నాగరాజు, యువజన అధ్యక్షులు కంఠమణి రమేష్, సుంకర సత్తిబాబు వేమపాటి సురేష్, మట్ట వెంకటేశ్వరరావు, పోసిన దేవరాయలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వీయ రక్షణ పై విద్యార్థినులకు అవగాహన

చోడవరం నీలగిరి వార్త ప్రతినిది

జిల్లా ఎస్పీ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు విద్యార్థినిలకు స్వీయ రక్షణ సెల్ఫ్ డిఫెన్స్ పై స్టేషన్ సీఐ పీ అప్పలరాజు ఎస్సై ల ఆధ్వర్యంలో బుధవారం నుండి మూడు రోజులు శిక్షణ ప్రారంభించారు. మండలం లోని నరసాపురం లో గల కస్తూరిబా బాలిక విద్యాలయం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు ప్రారంభం చేశారు. పాఠశాల బాలికలకు ఆపద సమయంలో తమని తాము దుండగుల నుండి ఎలా రక్షించుకోవాలో తెలియజేయుట కొరకు ఎన్ ఐ ఎస్ కోచ్ మరియు కరాటే మాస్టర్ గణేష్ వారి ఆద్వర్యంలో 3 రోజులు పాటు శిక్షణ అందిస్తున్నట్లు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# ప్రక్కిలంక లో ఇస్కాన్ టెంపుల్ అవుట్ పోస్ట్ మందిరం ప్రారంభం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ మందిరం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.రాజమండ్రి వారి ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలోలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన ఇస్కాన్ తాళ్లపూడి అవుట్ పోస్ట్ మందిరం బుధవారం శ్రీ మాన్ శ్యామాంగ శ్రీనివాస్ దాస్ ప్రభూజి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమాన్ సత్య గోపీనాథ్ హాజరయ్యి బుధవారం ఉదయం 8 గంటలకు జగన్నాథ్ బల దేవ్ సుభద్ర దేవి వార్లకు మహా అభిషేకం, హారతి చెప్పన్ భోగ నైవేద్యాలు సమర్పించారు. ఈ మందిరంలో నిత్యం ఉదయం4:30 నిమిషాలకు మంగళ హారతి 7:30 నిమిషాలకు అలంకరణ హారతి 8:30 నిమిషాలకు శ్యామాంగ శ్రీనివాస్ దాస్ ప్రభూజి చే ప్రవచన కార్యక్రమం ఉంటుందని ఈ మందిర నిర్వాహకులు చెన్న గోపాలకృష్ణ, గర్రె సురేష్ తెలిపారు. ఈ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగాఉదయం హెచ్. జి. సత్య గోపీనాథ్ ప్రభూజి వారిచే ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా ప్రసాద వితరణ జరిగింది. ఈ మహా పుణ్య కార్యక్రమములో తాళ్లపూడి మండల పరిసర గ్రామ భక్తులు పాల్గొన్నారు.




# కొవ్వూరు రైల్వే స్టేషన్ ని దక్షిణ మధ్య రైల్వే జీఎం తనిఖీలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పట్టణముగల రైల్వే స్టేషన్లో ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వస్తావా బుధవారం తనిఖీలు చేశారు. సిగ్నల్ లింగ్ రైల్వే ట్రాక్ నిర్వహణ, తాగునీటి సౌకర్యం మొదలకు వాటిని సమీక్షించారు. స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొవ్వూరు రైల్వే స్టేషన్ పరిరక్షణ సమితి సభ్యులు జివిఎం ను కలిసి కరోనా ముందు కొవ్వూరు రైల్వేస్టేషన్లో ఆగిన అన్ని రైళ్లను స్టేషన్లో లో ఆగేలా హాల్లను ఇవ్వాలని కోరారు ఎనిమిది కిలోమీటర్ల రాజమండ్రి ప్రయాణం చేయవలసి వస్తుందని ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని జివిఎం కి తెలియజేసి కోవూరు రైల్వే స్టేషన్ పరిరక్షణ సమితి సభ్యులు రైల్వే జీఎం కు వినతి పత్రం అందజేశారుఈ కార్యక్రమంలో గారపాటి రామ్మోహన్ రావ్, శ్రీవిల్సన్ రాజ్, వై శ్రీనివాస్, శ్రీసాంబయ్య, శ్రీప్రభాకర్, శ్రీచామర్తి మాస్టర్, పి ఎస్ ఎన్ మూర్తి, తరుణ్, ఆకుల పవన్,పి గణేష్ మరియు రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు





# సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు6(నీలగిరి వార్త):

సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకు రానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేధాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన



రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగిం చుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశ వ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరి స్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

# రిజర్వేషన్లపై అవగాహన లేని బిజెపి

## రిజర్వేషన్ల ధర్నాతో బిజెపి కళ్లు తెరవాలి

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

న్యూఢిల్లీ,ఆగస్ట్6(నీలగిరి వార్త):



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం జంతర్ మంతర్ చలో ఢిల్లీ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణఅన్నారు. ఈ ధర్నాతో బిజెపి కళ్లు తెరవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం తమ పోరాటం ఆగబోదన్నారు. ఈ మహాధర్నాకు 50 మంది కాంగ్రెస్ ఎంపీలు మద్దతిచ్చారని చెప్పారు. బీజేపీకి రిజర్వేషన్లు అంశంలో క్లారిటీ లేదన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఇస్తూ.. తెలంగాణలో అడ్డుకుం టాం అంటున్నారని ఫైర్ అయ్యారు. రిజర్వేషన్ల కోసం తమపోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. తెలంగాణ బీజేపీ నేతలకు రిజర్వేషన్లపై క్లారిటీ లేదన్నారు. బీసీలకు రిజర్వేషన్ ఇస్తే అడ్డుకుంటామని బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు. బీజేపీ తెలంగాణ నేతలు పార్టీ సమావేశాలు పెట్టుకుని రిజర్వేషన్ అంశాల్లో క్లారిటీ– తీసుకోవాలని సూచించారు. ప్రజలకు బీసీలకు ఏ విధంగా న్యాయం చేయాలో బీజేపీ నాయకులు ఆలోచన చేయాలన్నారు. బీసీలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ ÷డ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా జరుగుతోంది. ఇప్పటికే డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ హేశ్ కుమార్ గౌడ్ తో పాటు– మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

# ఉత్తరాఖండ్ వరదల్లో 28మంది కేరళ పర్యాటకుల గల్లంతు

డెహ్రాడూన్,ఆగస్ట్6(నీలగిరి వార్త)

:ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలి, సుఖీ అనే గ్రామాలను వరదలు ముంచెత్తాయి. భారీ వర్షం కారణంగా మెరుపు వరద ధరాలి గ్రామాన్ని సగం తుడిచిపెట్టేసింది. కళ్లముందే ఇళ్లు, వాహనాలు కొట్టు–కుపోయాయి. ప్రాణాలు రక్షించుకు నేందుకు పరుగెత్తుతున్న వారిని వరద రాకాసిలా ముంచెత్తింది. దీంతో పదుల సంఖ్యలో జనాలు బురదలో కూరుకు పోయారు. ఇండ్లు, హోటళ్లను బురద ముంచెత్తింది. దాదాపు 25 హోటళ్లు కొట్టుకుపోయాయి. వరద కారణ ంగా ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు– అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు– తెలుస్తోంది. ఉత్తరకాశీ నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, సహాయక బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టు–కుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.